www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 41 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com బుధవారం 27 - 05 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Guntur,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



కాంగ్రెస్ నేతలపై వ్యాఖ్యలు
తెలంగాణ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ పై వేటు




## పుణ్యం మాట దేవుడెరుగు రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి

- రాజమండ్రిలో పుష్కర ఏర్పాట్లను పరిశీలించిన పవన్
- గోదావరిలో కాలుష్య పరిస్థితిపై స్వయంగా తనిఖీలు
- ఆంధ్ర పేపర్ మిల్స్ వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతానికి బోటులో వెళ్లిన పవన్

**అమరావతి :**
రాజమండ్రిలో గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రెండో రోజు కూడా క్షేత్రస్థాయిలో కాలుష్య పరిస్థితిపై తనిఖీలు - మిగతా 2 లో

## అధికారుల తీరుపై
# సీఎం సీరియస్

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- బాగా పనిచేస్తే ప్రశంసలు
- నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్ క్లాసులు
- నిబంధనల పేరుతో ఫైళ్లను తొక్కిపెడతామంటే కుదరదు
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారుల తీరుపై సీఎం సీరియస్
- నిర్లక్ష్యంగా వ్యవహరించే వారికి ఓరియంటేషన్ క్లాసులు



**అమరావతి :**
సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సేవలు ప్రజలకు మరింత వేగంగా చేరేలా కాలం చెల్లిన ప్రభుత్వ నిబంధనలను - మిగతా 2 లో

## రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు



- రాజమండ్రిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో టాలీవుడ్ నిర్మాతల సమావేశం
- సింగిల్ స్క్రీన్ థియేటర్ల సమస్యలను పవన్ దృష్టికి తీసుకెళ్లిన నిర్మాతలు
- విద్యుత్ ఛార్జీల రాయితీ, కొత్త ఫిలిం పాలసీ తీసుకురావాలని విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన పవన్.. మంత్రి కందుల దుర్గేష్‌కు తక్షణ ఆదేశాలు!

**అమరావతి :**
ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను మంగళవారం రాజమండ్రిలో పలువురు ప్రముఖ టాలీవుడ్ నిర్మాతలు కలిశారు. పర్యటనలో భాగంగా నగరంలోని షెల్టన్ హోటల్‌లో బస చేసిన పవన్‌తో వారు సమావేశమై సినీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమావేశంలో - మిగతా 2 లో

## 'మోదీకి నేను చాలా పెద్ద అభిమానిని'

- ప్రధానిపై ట్రంప్ మరోసారి ప్రశంసల జల్లు
- అమెరికాపై భారత్ పూర్తిగా ఆధారపడవచ్చని ట్రంప్ వెల్లడి
- అమెరికా అధ్యక్షుడి ట్రంప్ వ్యక్తిగత సందేశం వివరాలను 'ట్రూత్ సోషల్'లో పంచుకున్నారు




**ఢిల్లీ :**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై మరోసారి ప్రశంసల జల్లు కురిపించారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ప్రధాని మోదీకి తాను పెద్ద అభిమానిని అన్నారు. అమెరికాపై భారత్ పూర్తిగా ఆధారపడవచ్చని ట్రంప్ అభిప్రాయపడ్డారు. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ చేసిన ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ఆయన రీట్వీట్ చేశారు. దీంతో పాటు ఢిల్లీలోని ప్రతిష్టాత్మక భారత్ మండపంలో జరిగిన అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన ఒక వీడియో క్లిప్‌ను కూడా జతచేశారు. అమెరికా అధ్యక్షుడి ట్రంప్ వ్యక్తిగత సందేశం వివరాలను 'ట్రూత్ సోషల్'లో పంచుకున్నారు. ఇందులో "అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాకు ఫోన్ చేశారు. ఆయన ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారు. 'నేను ప్రధానమంత్రి మోదీని ప్రేమిస్తున్నాను. మనం భారతదేశానికి ఇంతకంటే దగ్గరగా ఎప్పుడూ లేము. నేను ప్రధానమంత్రి మోదీకి పెద్ద అభిమానిని.'అని ట్రంప్ చెప్పి"నట్లు గోర్ పేర్కొన్నారు. భారత్ మండపంలో జరిగిన అమెరికా స్వాతంత్ర్య 250వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ట్రంప్ ఫోన్ సందేశాన్ని కొత్తగా నియమితులైన అమెరికా రాయబారి వినిపించారు. "అందరికీ నమస్కారం. నేను ప్రధానమంత్రిని ప్రేమిస్తున్నాను. నరేంద్ర మోదీ గొప్పవారు, ఆయన నా స్నేహితుడు. నేను ప్రధానమంత్రి మోదీకి పెద్ద అభిమానిని. - మిగతా 2 లో

## మోదీ సర్కార్‌కు 12 ఏళ్లు

- 'విజయాలు' ప్రచారానికి బీజేపీ భారీ ప్రణాళిక
- కేంద్రంలో మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంకు 12 ఏళ్లు పూర్తి
- దేశవ్యాప్తంగా '22 విజయాలు' ప్రచారం చేసేందుకు బీజేపీ ప్రణాళిక
- ఇది సుపరిపాలన, అభివృద్ధి ప్రస్థానంగా అభివర్ణించిన కమలదళం
- 'విధానాల పక్షవాతం' నుంచి దేశం బయటపడిందని కేంద్ర మంత్రుల వ్యాఖ్య
- వికసిత భారత్ లక్ష్యానికి ఈ 12 ఏళ్ల పాలనే పునాది అని స్పష్టీకరణ


2 లో




## బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి

- పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారి
- బంగ్లాదేశ్ అక్రమ వలసదారులకు సువేందు అధికారి డెడ్లీ వార్నింగ్
- మిమ్మల్ని జైళ్లలో పెట్టి, తిండి పెట్టి పోషించడం మాకు ఇష్టం లేదని వ్యాఖ్య
- చొరబాటుదారులను గుర్తించేందుకు రెడీ అవుతున్న యాక్షన్ ప్లాన్

**ఢిల్లీ :**
పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో, అంతర్గత భద్రతా వ్యవహారాలలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీ వలసదారులకు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి కఠిన హెచ్చరికలు జారీ చేశారు. అక్రమ చొరబాటుదారులను ఏరిపారేసే చర్యలను ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశిస్తూ.. "బంగ్లాదేశీ చొరబాటుదారులు ఎవరైనా ఉంటే వేగంగా ఇక్కడి నుంచి పారిపోండి. మిమ్మల్ని జైళ్లలో పెట్టి, మా ప్రజాధనంతో తిండి పెట్టి పోషించడం మాకు ఎంతమాత్రం ఇష్టం లేదు. మా డబ్బును ఎందుకు వృథా చేయాలి" అంటూ సంచలన వ్యాఖ్యలు - మిగతా 2 లో

## తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత



- రేవంత్ సర్కారుపై ఫిర్యాదు
- భూసేకరణ బాధితుల సమస్యలపై గవర్నర్‌ను కలిసిన కవిత
- ఖమ్మం, పరిగి, ఆర్ఆర్ఆర్ బాధితుల సమస్యలను వివరించిన కవిత
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- బాధితులకు న్యాయం జరగకపోతే మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరిక

**హైదరాబాద్ :**
రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ కారణంగా నిరాశ్రయులైన బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ రక్షణ సమితి (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కె. కవిత గవర్నర్‌ను కోరారు. మంగళవారం ఆమె ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహరాజ్, పలువురు బాధితులతో కలిసి గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్‌భవన్‌లో కలిశారు. - మిగతా 2 లో


2 లో

## 3 రోజుల పోలీసు కస్టడీకి బండి భగీరథ్

- బండి భగీరథ్ పోక్సో కేసు
- బండి భగీరథ్ 3 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతి
- బండి భగీరథ్‌ను విచారించనున్న పేట్‌బషీరాబాద్ పోలీసులు
- పోక్సో కేసులో ఈనెల 16న బండి బగీరథ్ అరెస్టు

## అజ్ఞాతంలో తెలంగాణకు చెందిన
# మరో ముగ్గురు మాత్రమే

- తెలంగాణకు చెందిన మరో ముగ్గురు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారు
- తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్
- పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్ట్ సెంట్రల్ కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోశ్
- తెలంగాణకు చెందిన మరో ముగ్గురు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



**హైదరాబాద్ :**
మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు పసునూరి నరహరి అలియాస్ సంతోశ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. భార్య దానమ్మతో కలిసి నరహరి లొంగిపోయారని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. నరహరి హనుమకొండ జిల్లా సోమిడి గ్రామానికి చెందినవారన్నారు. డిగ్రీ చదువుతున్న సమయంలోనే ఉద్యమంలోకి వెళ్లి గోపన్న దళం, రామన్న స్క్వాడ్ దండకారణ్యంలో పని చేశారని వివరించారు. 1986లో నరహరి కమాండర్‌గా పదోన్నతి పొందగా.. 2017 నాటికి కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగారని సీవీ ఆనంద్ చెప్పారు. తుపాకులు, మోర్టార్లు, రాకెట్లు, గ్రనేడ్ల తయారీలో నరహరి నిపుణుడని డీజీపీ తెలిపారు. 2004లో నరహరి భార్య దానమ్మను అరెస్టు చేశారని సీవీ ఆనంద్ వెల్లడించారు. ఏడు సంవత్సరాల పాటు దానమ్మ జైలులో ఉన్నారని.. అనంతరం బెయిల్‌పై విడుదలై - మిగతా 2 లో

# సంపాదకీయం

## సమాజానికి 'పోక్సో' ఓ హెచ్చరిక!




ఢిల్లీలో జరిగిన నిర్భయ ఘటన వంటివి భవిష్యత్తులో జరగకూడదని 2013లో కేంద్ర ప్రభుత్వం పోక్సో చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. కానీ ప్రతి లక్ష మంది చిన్నారుల్లో 15.6 మంది పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే లైంగిక నేరాలకు గురవుతున్నారనీ, ఏటికేడాది ఈ చట్టం కింద నమోదయ్యే కేసులు కూడా పెరుగుతున్నాయని జాతీయ నేర నమోదు విభాగం(ఎన్సీఆర్బీ) ఈ మధ్య తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఒక్క 2024లోనే దేశం మొత్తం మీద 69,191 పోక్సో కేసులు నమోదైతే, వారిలో తీవ్ర లైంగిక దాడులకు గురైన బాలికల సంఖ్య 43,675. కాగా ఈ బాధితుల్లో 16--18 ఏళ్ల బాలికలు 24,000 మందికి పైనే ఉన్నారు. ప్రతి పోక్సో కేసు వెనుక చిద్రమైన ఒక చిన్నారి జీవితమే కాదు, వ్యవస్థాగత లోపమూ కచ్చితంగా ఉంది. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో వెలుగులోకి వచ్చిన రెండు వరుస ఘటనలు నేటి కాలంలో పిల్లల భద్రతా లోపాలను మరోసారి ఎత్తిచూపుతున్నాయి. అదేవిధంగా సమాజానికి ప్రమాద సంకేతాలనూ పంపుతున్నాయి.హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చిన సంఘటన, అలాగే ఒంగోలుకు చెందిన ఒక మహిళా ప్రత్యేక అధికారిణి పోక్సో కేసులో జైలుకు వెళ్లడం వంటి సంఘటనలను కేవలం వ్యక్తిగత ఘటనలుగా చూడకూడదు. ఇవి సమాజంలో పెరుగుతున్న ప్రమాదకర ధోరణికి హెచ్చరికలు. విలువల సంక్షోభానికి, అధికార వ్యవస్థల్లో ఏర్పడుతున్న నైతిక పతనానికి ఇవి స్పష్టమైన సంకేతాలు. చాలావరకూ పోక్సో కేసుల్లో బాధితులు తమకు తెలిసిన వ్యక్తుల చేతుల్లో లైంగిక దాడులకు గురవుతున్నారు.అసలు ఎందుకు ఇటువంటి ఘటనలు పెరుగుతున్నాయి? ఇది కేవలం చట్టవ్యవస్థ వైఫల్యమా? లేక సమాజం మొత్తం నెమ్మదిగా ఒక అనాసక్తి, నైతిక గందరగోళం వైపు జారిపోతుందా? ఇలాంటి ఘటనలు బయటపడినప్పుడల్లా మన సమాజం రెండు ప్రమాదకరమైన ప్రతిస్పందనలు చూపుతోంది. ఒకటి-- ఇవి రాజకీయంగా తయారు చేసిన కేసులు కావచ్చు అని. రెండోది-- రెండు రోజులు చర్చించి మర్చిపోవడం. ఈ రెండు ధోరణులూ ప్రమాదకరమే. ఇప్పుడు అవసరమైంది కేవలం చట్టాలు సక్రమంగా అమలు కావడం ఒక్కటే కాదు. వాటి గురించి బాలలకు అవగాహన కల్పించడం, బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మెలిగేలా, తమని తాము కాపాడుకునేలా చూడటం కూడా ఎంతో అవసరం.ఇప్పుడు నేరాల తీరు మారుతోంది. 'డిజిటల్ గ్రూమింగ్' అనే కొత్త ముప్పు పిల్లలను మరింత ప్రమాదంలోకి నెడుతోంది. సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు, ప్రైవేట్ చాట్స్, గేమింగ్ ప్లాట్‌ఫారాలు-- నేరస్తులకు పిల్లల వరకు చేరుకునే మార్గాలుగా మారుతున్నాయి. పిల్లలు ఏం చూస్తున్నారు? ఎవరితో మాట్లాడుతున్నారు? అనే విషయంలో కుటుంబాల్లో పర్యవేక్షణ తగ్గిపోవడం పరిస్థితిని మరింత సంక్లిష్టం చేస్తోంది. అలానే వెబ్ సిరీస్‌లు, సినిమాల్లోని మితిమీరిన నేర, అశ్లీల దృశ్యాలు యువతపై వికృత ప్రభావం చూపుతున్నాయి. వాటి ప్రేరణతో అకృత్యాలకు, నేరాలకు పాల్పడుతున్న మైనర్లు, యువత సంఖ్య కూడా ఇటీవల అధికమవుతోంది. చాలా మంది చిన్నారులు తమపై జరిగిన దాడిని బయటకు చెప్పలేకపోతున్నారు. ఎందుకంటే అది లైంగిక దాడి అని తెలియకపోవడం, మరొకటి భయం. 'కుటుంబ పరువు పోతుంది' అనే మానసిక ఒత్తిడి వారిని మౌనంలోకి నెడుతోంది. చాలా విద్యాసంస్థల్లో చైల్డ్ ప్రొటెక్షన్ మెకానిజం కేవలం పత్రాలకే పరిమితం అవుతోంది. పిల్లలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి చాలా చోట్ల స్పష్టమైన అవగాహన ఇవ్వడం లేదు. స్కూల్ కౌన్సిలర్లు, ఫిర్యాదు వ్యవస్థలు సక్రమంగా లేకపోవడంతో పిల్లలకు తమ సమస్యలను చెప్పుకునే అనువైన వాతావరణం విద్యాసంస్థల్లో కరువవుతోంది.పిల్లలకు మొదటి గురువులు తల్లిదండ్రులే. కాబట్టి వాళ్లని వాళ్లు కాపాడుకోవడంతో పాటు సమాజంలో ఉత్తమ పౌరుడిగా ఎదిగేందుకు రెక్కలు ఇవ్వాలి. తల్లిదండ్రులు పిల్లలతో మాట్లాడటమేకాక, స్వేచ్ఛగా ప్రతి విషయం పంచుకునే సమయాన్నీ చొరవనీ కల్పించాలి. ఎన్ని తలమునకలయ్యే బాధ్యతలు ఉన్నా పిల్లల్ని ఓ కంట గమనిస్తూ ఉండాలి. వారి భావోద్వేగాల్ని, భయాల్ని చెప్పకుండానే అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలి.స్కూళ్లలో నైతిక విలువల పట్ల విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించాలి. అందుకోసం చదువుల్ని సంస్కరించాలి. విద్యాసంస్థల యాజమాన్యాలు సైతం విద్యార్థులను నిశితంగా గమనించాలి. ప్రతి స్కూల్‌లోనూ పిల్లల భద్రతతో పాటు, పోక్సో చట్టం గురించి అవగాహన తరగతులు నిర్వహించాలి. పిల్లలకు సైబర్ నేరాలతోపాటు, చట్టాలు, శిక్షల గురించి కూడా తెలియజెప్పాలి. మీడియాలో నిరంతరం వచ్చే విషయాలను వారి దృష్టికి తేవడంతో పాటు పర్యవసానాలను వివరించి చెప్పాలి. స్కూళ్లలోనే కాదు, గేటెడ్ కమ్యూనిటీల నుంచి గ్రామవార్డుల వరకూ దీనిని చర్చించదగిన అంశంగా పరిగణించి ప్రభుత్వంతో పాటు ఎన్జీవోలు కూడా సామాన్యుల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు నడుం బిగించాలి. పోక్సో చట్టం గురించి చెప్పడంతో పాటు అన్యాయం జరిగిన వెంటనే ఫిర్యాదు చేసే ధోరణిని అలవాటు చేయాలి. ఈ విషయం మనం సీరియస్‌గా తీసుకోకపోతే, రేపటి తరానికి భద్రమైన బాల్యం ఇవ్వలేం.

# 'మోదీకి నేను చాలా పెద్ద అభిమానిని'



**మొదటిపేజీ తరువాయి -** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నిన్నటితో 12 సంవత్సరాలు పూర్తయింది. ఈ దశాబ్ద కాలానికి పైబడిన ప్రస్థానాన్ని సుపరిపాలన, అభివృద్ధి, జాతీయ పరివర్తనకు చిరునామాగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభివర్ణించింది. ఈ మైలురాయిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా భారీ ప్రచార కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తమ ప్రభుత్వం సాధించిన '22 ముఖ్యమైన విజయాలను' ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు కేంద్ర మంత్రులు, బీజేపీ ముఖ్యమంత్రులు, ఎంపీలు, నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు.ఈ 12 ఏళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, ఆర్థిక సంస్కరణలు, డిజిటల్ పాలన, విదేశాంగ విధానంలో సాధించిన విజయాలు, సామాజిక రంగంలో చేపట్టిన కార్యక్రమా లను ఈ ప్రచారం ద్వారా ప్రజలకు వివరించనున్నారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ 12 ఏళ్ల ప్రస్థానాన్ని 'సంకల్పం నుంచి సాఫల్యం వరకు' సాగిన యాత్రగా అభివర్ణించారు. "2014 మే 26న ప్రారంభమైన ఈ శకం కేవలం ప్రభుత్వ మార్పు కాదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం తిరిగి పొందిన ఆత్మవిశ్వాసం, సాంస్కృతిక పునరుజ్జీవనానికి చారిత్రక ఘట్టం" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' అనే మంత్రంతో పాటు అంత్యోదయ స్ఫూర్తితో ప్రభుత్వం పాలన సాగించిందని, సామాన్యుడి జీవితంలో మార్పు తెచ్చిందని అన్నారు. 'వికాస్ భీ, విరాసత్ భీ' (అభివృద్ధి, వారసత్వం) రెండింటినీ సమతుల్యం చేశారని, ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడం ద్వారా దేశం ఇప్పుడు మరింత సురక్షితంగా ఉందని తెలిపారు. 2047 నాటికి 'వికసిత భారత్' నిర్మాణానికి ఈ 12 ఏళ్ల పాలనే బలమైన పునాది అని ఆయన పేర్కొన్నారు.రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ.. 2014 మే 26న భారతదేశ అభివృద్ధి, నాగరిక ప్రస్థానంలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైందని అన్నారు. "ఆర్థికాభివృద్ధి, సామాజిక సంక్షేమం నుంచి ఆత్మనిర్భర్ భారత్, డిజిటల్ పరివర్తన వరకు, మౌలిక సదుపాయాల నుంచి బలమైన జాతీయ భద్రత వరకు ప్రతి రంగంలోనూ దేశం అపూర్వమైన వేగంతో పురోగమించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. దేశ వృద్ధి ఇప్పుడు మరింత విస్తృతమైనదిగా, సమ్మిళితమైనదిగా మారిందన్నారు. దశాబ్దాలుగా తెరమరుగైన కోట్లాది మంది ప్రజలు దేశాభివృద్ధిలో భాగస్వాములయ్యారని, మోదీ ఒక నిజమైన 'ప్రధాన్-సేవక్' అని కొనియాడారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ.. గడిచిన 12 ఏళ్ల సేవ, సుపరిపాలన, పేదల సంక్షేమానికి అంకితమైనవని అన్నారు. ఒకప్పుడు దేశం ఎదుర్కొన్న 'విధానాల పక్షవాతం' నుంచి బయటపడి 'సంస్కరణ, పనితీరు, పరివర్తన' మంత్రంతో ముందుకు సాగుతోందని చెప్పారు. ఈ కాలాన్ని భారతదేశ పునర్నిర్మాణానికి, ప్రజా సంక్షేమానికి ఒక 'స్వర్ణయుగం'గా అభివర్ణించారు. జన్ ధన్ ఖాతాల నుంచి ఆయుష్మాన్ భారత్ వరకు, పీఎం ఆవాస్ యోజన నుంచి డిజిటల్ ఇండియా వరకు ఎన్నో పథకాలతో ప్రధాని మోదీ అభివృద్ధి, సంక్షేమాలలో కొత్త అధ్యాయాన్ని లిఖించారని ప్రశంసించారు.

## అకారుల తీరుపై సీఎం సీరియస్



**మొదటిపేజీ తరువాయి -** సవరించడానికి తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు. బాగా పనిచేసే అధికారులను ప్రశంసిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఓరియెంటేషన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి నియమించిన నోడల్ అధికారుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏడాదిలోగా రెవెన్యూ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అయితే ఆ సమయం ఇప్పటికే గడిచిపోయిందని ఆయన అధికారులకు గుర్తు చేశారు. ముఖ్యంగా కుటుంబ కలహాల కారణంగా నిలిచిపోయిన భూ వివాదాలను మానవతా దృక్పథంతో కౌన్సెలింగ్ అందించడం ద్వారా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇకపై ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ధృవీకరణ పత్రాలను వారు నేరుగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నిబంధనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆర్టీజీఎస్‌తో సమర్థవంతమైన సమన్వయం ఉండేలా ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించే చర్యలు 'గోల్డెన్ అవర్' భావన సైబర్ విధానం, ఇతర సంబంధిత అంశాలపై చర్చలు జరిగాయి. వీటన్నిటినీ కచ్చితంగా అమలు చేసే విధంగా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పలువురు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశీ చొరబాటుదారులు తక్షణమే పారిపోండి



**మొదటిపేజీ తరువాయి -** చేశారు.బీజేపీ ప్రధాన ఎన్నికల హామీలలో ఒకటైన అక్రమ వలసదారుల ఏరివేతపై ఇప్పుడు సువేందు సర్కార్ పూర్తిస్థాయిలో యాక్షన్ ప్లాన్‌ను అమలు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా చొరబాటుదారులను గుర్తించి, వారిని నిర్బంధించడానికి ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అక్రమంగా ఉంటున్న బంగ్లాదేశీయులతో పాటు రోహింగ్యాలను కూడా కచ్చితంగా గుర్తించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. ఈ మేరకు బెంగాల్‌లోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి లిఖితపూర్వక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. నిర్బంధ కేంద్రాల ఏర్పాటు కోసం అనువైన స్థలాలను తక్షణమే అన్వేషించాలని జిల్లా యంత్రాంగాలను ఆదేశించారు.ముఖ్యమంత్రి సువేందు అధికారి ఇచ్చిన ఈ గట్టి వార్నింగ్‌తో పశ్చిమ బెంగాల్ సరిహద్దు జిల్లాలైన ఉత్తర 24 పరగణాలు, మాల్దా వంటి ప్రాంతాలలో అప్పుడే చలనం మొదలైంది. చాలామంది అక్రమ వలసదారులు తమ సొంత దేశానికి తిరిగి వెళ్ళిపోవడానికి సరిహద్దుల వైపునకు కదులుతున్నట్టు నివేదికలు చెబుతున్నాయి. పట్టుబడిన చొరబాటుదారుల గుర్తింపును నిర్ధారించిన తర్వాత, చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి వారిని తిరిగి బంగ్లాదేశ్ పంపివేయడానికి ప్రభుత్వం సర్వసిద్ధం అవుతోంది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా మరోసారి అక్రమ వలసల అంశంపై పెద్ద ఎత్తున చర్చకు దారితీసింది.

# తెలంగాణ గవర్నర్ ను కలిసిన కవిత



**మొదటిపేజీ తరువాయి -** ఈ సందర్భంగా ఆయనకు ఒక వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతకు గురైన బాధితులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, పరిగి మండలం కడ్లాపూర్‌లో ఇండస్ట్రియల్ పార్క్ కోసం జారీ చేసిన భూసేకరణ నోటీసును రద్దు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు. అలాగే, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ మార్పు, ఇతర భూసేకరణ సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.గవర్నర్‌తో భేటీ అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళల ఇళ్లను కూల్చివేస్తున్నారని, రేవంత్ రెడ్డి ఒక నిర్దయుడైన ముఖ్యమంత్రి అని, కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గమైన పాలన అందిస్తోందని ఆమె విమర్శించారు. వంద రూపాయల చీరలు పంచి బాధితులను లక్షాధికారులను చేశానని సీఎం అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు.తమ పోరాటాల ఫలితంగా వెలుగుమట్ల బాధితులకు అదే స్థలంలో భూమి కేటాయించడానికి ప్రభుత్వం అంగీకరించిందని, పరిగి, ఆర్ఆర్ఆర్ భూసేకరణ ప్రక్రియలను నిలిపివేసిందని కవిత తెలిపారు. ఇవి పాక్షిక విజయాలని, సంపూర్ణ న్యాయం కోసం కేంద్రం ప్రమేయం అవసరమని, అందుకే గవర్నర్‌ను కలిశామన్నారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారని, అన్ని అంశాలపై నివేదిక తెప్పించుకుని న్యాయం చేస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం జరగని పక్షంలో మరోసారి ఉద్యమబాట పడతామని ఆమె హెచ్చరించారు.

## అజ్ఞాతంలో తెలంగాణకు చెందిన మరో ముగ్గురు మాత్రమే




**మొదటిపేజీ తరువాయి -** మళ్లీ మావోయిస్టు ఉద్యమంలోకి వెళ్లారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయం అందిస్తోందన్న డీజీపీ.. అజ్ఞాతంలో ఉన్నవారు జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు.మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలిందన్న సీవీ ఆనంద్ అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలని కోరారు. మావోయిస్టు కార్యకలాపాలను నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా కృషి చేస్తున్నాయని అన్నారు. తెలంగాణకు చెందిన మరో ముగ్గురు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని, గణపతి, జాడే సుజాత, వార్త శేఖర్ మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారని తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయం అందిస్తోందని పేర్కొన్నారు."మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ తగిలింది. సెంట్రల్ కమిటీ సభ్యుడు పసునూరి నరహరి లొంగిపోయారు. భార్య దానమ్మతో కలిసి పసునూరి నరహరి లొంగిపోయారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు లొంగిపోవాలి. తెలంగాణకు చెందిన మరో ముగ్గురు మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారు. గణపతి, జాడే సుజాత, వార్త శేఖర్ మాత్రమే అజ్ఞాతంలో ఉన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం సాయం అందిస్తోంది"

## 3 రోజుల పోలీసు కస్టడీకి బండి భగీరథ్



**మొదటిపేజీ తరువాయి -** పోక్సో కేసులో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్‌ని 3 రోజులపాటు కస్టడీకి మల్కాజిగిరి కోర్టు అనుమతించింది. బండి భగీరథ్‌ను పేట్‌బషీరాబాద్ పోలీసులు విచారించనున్నారు. బండి భగీరథ్‌ను వారం పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరినా, మూడు రోజులు మాత్రమే కస్టడీకి మల్కాజిగిరి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. పోక్సో కేసులో ఈనెల 16న అరెస్టైన భగీరథ్.. ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## రాజమండ్రిలో పవన్ కల్యాణ్‌ను కలిసిన టాలీవుడ్ నిర్మాతలు

**మొదటిపేజీ తరువాయి -** మైత్రీ మూవీ మేకర్స్ అధినేత వై. రవిశంకర్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ, షైన్ స్క్రీన్స్ నిర్మాత సాహు గారపాటి, కిలారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.రాష్ట్రంలో సింగిల్ స్క్రీన్ థియేటర్లు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభాన్ని నిర్మాతలు పవన్ కల్యాణ్‌కు వివరించారు. థియేటర్ యాజమానులు, డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలకు మధ్య ఆదాయ పంపకాల (రెవెన్యూ షేరింగ్) విషయంలో నెలకొన్న వివాదాలతో పరిశ్రమ తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు. అధిక విద్యుత్ ఛార్జీలు, నిర్వహణ వ్యయంతో చాలా థియేటర్లు మూసివేత అంచున ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జోక్యం చేసుకుని, పరిశ్రమకు అండగా నిలవాలని నిర్మాతలు కోరారు. సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ కోసం ప్రత్యేకంగా ఒక నూతన ఫిలిం పాలసీని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు విద్యుత్ బిల్లులపై రాయితీలు కల్పించాలని కోరారు.నిర్మాతలు చెప్పిన సమస్యలను సానుకూలంగా విన్న పవన్ కల్యాణ్, తెలుగు సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారానికి తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన ఆయన, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. విద్యుత్ రాయితీలపై వచ్చిన ప్రతిపాదనలను వెంటనే పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు. పవన్ సానుకూల స్పందనతో త్వరలోనే తమ సమస్యలు పరిష్కారమవుతాయని టాలీవుడ్ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## పుణ్యం మాట దేవుడెరుగు

**మొదటిపేజీ తరువాయి -** చేపట్టారు. వెంకటనగరం సమీపంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ నుంచి పారిశ్రామిక వ్యర్థాలు నదిలో కలిసే ప్రాంతాన్ని ఆయన బోటులో వెళ్లి స్వయంగా పరిశీలించారు. అక్కడ అధికారులతో నీటి నమూనాలను (శాంపిల్స్) సేకరింపజేశారు. ఈ సందర్భంగా పవన్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. "పవిత్ర గోదావరిలో పారిశ్రామిక వ్యర్థాలు కలవడం దారుణం. పుష్కరాల వేళ ఈ నీటిలో స్నానం చేస్తే పుణ్యం మాట దేవుడెరుగు... రోగాలు మాత్రం కచ్చితంగా వస్తాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఏలూరులో తాగునీటి కాలుష్యం కారణంగా జరిగిన ప్రమాదాలను గుర్తు చేస్తూ, రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంత అవసరమో, పర్యావరణ పరిరక్షణ కూడా అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ కాలుష్య సమస్యపై త్వరలోనే అసెంబ్లీ, కేబినెట్ సమావేశాల్లో చర్చిస్తామన్నారు. పుష్కరాల రేవులను కేవలం అందంగా తీర్చిదిద్దడమే కాదు, నది కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత కూడా ఉందని మంత్రి కందుల దుర్గేష్‌ను ఉద్దేశించి పవన్ అన్నారు. పేపర్ మిల్స్ కాలుష్యంపై తాము నిఘా ఉంచామని, అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు.

## 'మోదీకి నేను చాలా పెద్ద అభిమానిని'

**మొదటిపేజీ తరువాయి -** మనం భారతదేశానికి ఇంతకంటే దగ్గరగా ఎప్పుడూ లేము. భారతదేశం నాపై, మన దేశంపై 100 శాతం ఆధారపడవచ్చు. వారికి ఎప్పుడైనా సహాయం అవసరమైతే, ఎక్కడికి ఫోన్ చేయాలో వారికి తెలుసు. వారు సరిగ్గా ఇక్కడికే ఫోన్ చేస్తారు. ప్రధానమంత్రి మోదీకి నమస్కారం. నేను మీ పెద్ద అభిమానినని ఆయనకు తెలపండి" అంటూ ట్రంప్ తన టెలిఫోన్ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తన రాయబారులను ట్రంప్ ప్రశంసించారు. మార్కో రూబియోను అమెరికా చరిత్రలోనే గొప్ప విదేశాంగ మంత్రిగా అభివర్ణించారు. భారత్ మండపంలో జరిగిన కార్యక్రమానికి భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, భారత్‌లో అమెరికా రాయబారి గోర్‌తో పాటు పలువురు దౌత్యవేత్తలు పాల్గొన్నారు.

## రాజాసింగ్‌కు సైబర్ కేటుగాడి ఫేక్ కాల్.. ప్రమాదం నుంచి తప్పించుకున్న రాజాసింగ్!



సెలబ్రిటీల నుండి సామాన్యుల వరకు చాలామందిని సైబర్ నేరగాళ్లు బురిడీ కొట్టిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లక్ష్యంగా చేసుకుని కుచ్చుటోపీ పెట్టేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వ ఉన్నతాధికారిగా పరిచయం చేసుకుని ఒక గుర్తు తెలియని వ్యక్తి మోసానికి తెరలేపగా, అప్రమత్తమైన రాజాసింగ్ తృటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఈ ఫేక్ కాల్ ఉదంతంపై ఆయన స్వయంగా ఒక వీడియోను విడుదల చేసి వివరాలు వెల్లడించారు.రాజాసింగ్ తెలిపిన వివరాల ప్రకారం... నిన్న సాయంత్రం ఆయనకు ఒక గుర్తు తెలియని నంబర్ నుంచి కాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తాను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో అడిషనల్ సెక్రటరీ దిలీప్ కుమార్‌ని అంటూ పరిచయం చేసుకున్నాడు. "ప్రధాన మంత్రి వికసిత్ భారత్" పథకం కింద తెలంగాణలో ప్రతి నియోజకవర్గానికి రూ.3 కోట్లు మంజూరయ్యాయని, దీని ద్వారా నియోజకవర్గ యువతకు 50 శాతం సబ్సిడీతో రూ.10 లక్షల రుణాలు ఇస్తామని నమ్మబలికాడు. అన్నింటిలో ముందుండే మీరు ఈ స్కీమ్‌కు ఎందుకు అప్లై చేయలేదని ప్రశ్నిస్తూ.. ఇవాళ రాత్రిలోపే ఆధార్ కార్డ్ వివరాలు పంపాలని ఒత్తిడి చేశాడు.ఈ గడువు విధింపుతో అనుమానం వచ్చిన రాజాసింగ్... వెంటనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పీఏకు ఫోన్ చేసి క్రాస్ చెక్ చేసుకున్నారు. ఆర్థిక శాఖలో దిలీప్ కుమార్ అనే అధికారి ఎవరూ లేరని, అసలు అలాంటి స్కీమే లేదని తేలడంతో అది ఫేక్ కాల్ అని నిర్ధారించుకున్నారు. నియోజకవర్గ ప్రగతి కోసమని ఆశపడి ప్రజాప్రతినిధులు ఇలాంటి మోసాల బారిన పడే ప్రమాదం ఉందని, రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్యేలు అప్రమత్తంగా ఉండాలని రాజాసింగ్ హెచ్చరించారు. ఈ సైబర్ నేరగాడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గ మెంబర్షిప్ ఇంచార్జ్‌గా నియమితులైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు శు భాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,మే26.అక్షర టైమ్స్:-ప్రతినిధి :** శేరిలింగంపల్లి నియోజకవర్గ మెంబర్షిప్ ఇంచార్జ్‌గా ఇటీవల నియమితులైన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని,బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు కార్యకర్తల సమన్వయం వంటి అంశాలపై చర్చించారు.శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుంది.కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేసి పార్టీని ప్రజల్లోకి మరింత తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, మల్లేష్ ముదిరాజ్, పవన్, సాయి నందన్ ముదిరాజ్, భీమేష్, గౌతమ్, శ్రీకాంత్ యాదవ్, గణేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు మహానాడు కార్యక్రమం ఘనంగా, దిగ్విజయంగా నిర్వహించాలి





**కాకినాడ,మే26.అక్షర టైమ్స్:-** కాకినాడ సిటీ నియోజకవర్గం నందు 10 క్లస్టర్లలో నిర్వహించే మహా నాడు కార్యక్రమాన్ని మహా నాడు ఏర్పాట్లను మహా నాడు స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఏర్పాట్లు పక్కాగా నిర్వహిం చాలని, కూటమి నాయ కులకు కార్య కర్తలకు దిశా నిర్దేశం చేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు, పరిశీలికులు పెచ్చెట్టి చంద్రమౌళి.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున మహానాడుకు తరలివచ్చే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు త్రాగు నీరు, మజ్జిగ, అల్పాహారం, భోజన ఏర్పాటు చేయడం జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సమన్వయంతో పని పనిచేయాలని, రెండు రోజుల క్లస్టర్ వారీగా నిర్వహించు మహానాడును కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కూటమి నాయకులకు ఆదేశించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు పెచ్చెట్టి చంద్రమౌళి మాట్లాడుతూ మే 27, 28 తేదీలలో ప్రతి నియోజకవర్గము నందు క్లస్టర్ వారీగా మహానాడును నిర్వహించడం జరుగుతుందని, ప్రతి క్లస్టర్ నందు లైవ్ టెలికాస్ట్ ఎల్ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు శేఖర్, వనమాడి మోహన్ వర్మ, పంతాడి రాజు, చింతా పేర్రాజు, పలివెల రవి, గాఖ రహీం, చింతలపూడి రవి, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.


## బావోజీపేట కబడ్డీ టోర్నమెంట్ కు కంబాల లక్ష రూపాయలు విరాళం



**గోకవరం,మే26.అక్షర టైమ్స్:-** గోకవరం మండలం బావోజీ పేట గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ టోర్నమెంట్ కు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందించారు. ఇటీవలే బావోజీ పేట హనుమాన్ యూత్ సభ్యులు, కంబాల శ్రీనివాసరావుని కలిసి, కబడ్డీ టోర్నమెంట్ సహకారం అందించాలని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఉండటంతో ఆ నగదును వారికి అందించాలని రామసేన సభ్యులు, బీజేపీ నాయకులను ఆదేశించారు. ఆయన ఆదేశాల ప్రకారం గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద లక్ష రూపాయలు నగదును బావోజీ పేట గ్రామ పెద్దలు, కబడ్డీ యూత్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు కంబాల శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు పెద్దాడ వెంకన్న దొర, అంబటి శ్రీను, గ్రామస్తులు జీ. రామకృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గత వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కార్పొరేషన్ సొమ్ములను దోచుకున్న కిషోర్



**కాకినాడ,మే26.అక్షర టైమ్స్:-** గత వైసిపి ప్రభుత్వ హయాంలో అడ్డగోలుగా కార్పొరేషన్ సొమ్ములను దోచుకున్న ఎంజీకె.కిషోర్, కల్లు మూసుకుపోయి అవాస్తవాలు మాట్లాడుతున్నాడని తెలుగుదేశం పార్టీ 22 వ డివిజన్ ఇంచార్జ్ పిర్ల లక్ష్మీ ప్రసన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో విమర్శించారు.ఈ సందర్భంగా పిర్ల లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ కిషోర్ తన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కూటమి ప్రభుత్వంపై బురద జల్లుతూ, గత వైసిపి ప్రభుత్వంలో కార్పొరేషన్ సొమ్ముతో ఒంటికి పట్టిన కొవ్వుతో అవాస్తవాలు మాట్లాడుతున్నాడని, ఎం.ఎస్.ఎన్. చారిటీస్ మైదానాన్ని చెత్తతో నింపేందుకు ప్రయత్నం చేస్తే తాము అడ్డుకున్నామని, ఎమ్మెల్యే కొండబాబు సహకారంతో గ్రావిల్ తో గ్రౌండ్ అభివృద్ధి చేయడం జరిగిందని, తన అక్రమ సంపాదన కోసం మాజీ కార్పొరేటర్ కిషోర్ జగన్నాధపురం చిన్న మార్కెట్లో తన అనుచరులు చేత గోడ్డు మాంసం ఇక్రయించి, మటన్ వ్యాపారస్తులకు చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించాడని, చిన్న మార్కెట్లో షాపులను తన కార్యకర్తలకు అమ్ముకుని లక్షల రూపాయలు కార్పొరేషన్కు చందవలసిన సొమ్ములను దోచుకున్నాడని, గొల్లవారి పేటలో ఉన్న కృష్ణుడి గుడికి సంబంధించి నిర్మాణంలో లక్షలాది రూపాయలు కిషోర్ దోచేయడం జరిగిందని, గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ నిధులతో నిర్మించిన భవనాలకు తన సొంత డబ్బులతో నిర్మించినట్లు తన కుటుంబసభ్యుల పేర్లు పెట్టుకున్నాడని, ఎన్నికలు ఎప్పుడు వచ్చిన అవినీతి కిషోర్ ను డివిజన్ నుండి తరిమికొట్టేందుకు స్థానిక ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శించారు.ఈ సమావేశంలో తెలుగుదేశం నాయకురాలు కొపనాతి నాగ కుమారి, వడిసల దాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తుంది.. హెల్మెట్ మరో జన్మనిస్తుంది



"అమ్మ జన్మనిస్తుంది... హెల్మెట్ మరో జన్మనిస్తుంది" అనే నినాదం ప్రతి వాహనదారుడి మనసులో నిలిచిపోవాల్సిన సందేశం. మనకు ఈ ప్రపంచాన్ని చూపించేది అమ్మ అయితే, ఆ జీవితాన్ని ప్రమాదాల నుంచి కాపాడేది హెల్మెట్. నేటి వేగవంతమైన జీవనశైలిలో రోడ్డు ప్రమాదాలు సాధారణమైపోయాయి. ప్రతిరోజూ పత్రికల్లో, టీవీల్లో, సోషల్ మీడియాలో ప్రమాద వార్తలు కనిపిస్తూనే ఉన్నాయి. వీటిలో చాలా ప్రమాదాల్లో ప్రాణనష్టం జరగడానికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమే.బైక్‌పై ప్రయాణించే వ్యక్తికి తలే అత్యంత కీలకమైన భాగం. ప్రమాద సమయంలో శరీరానికి గాయాలైనా చికిత్సతో కోలుకునే అవకాశం ఉంటుంది. కానీ తలకు బలమైన దెబ్బ తగిలితే ప్రాణాపాయం తప్పదు. అలాంటి సమయంలో తలకు రక్షణగా నిలిచేది హెల్మెట్ మాత్రమే. అందుకే హెల్మెట్‌ను కేవలం ఒక వస్తువుగా కాకుండా "ప్రాణ రక్షక కవచం"గా భావించాలి.

**నిర్లక్ష్యం ఒక కుటుంబాన్ని అనాథ చేస్తుంది.**

చాలామంది "ఇంటికి దగ్గరలోనే వెళ్తున్నాం", "స్లోగా డ్రైవ్ చేస్తున్నాం", "కొద్దిసేపే కదా" అంటూ హెల్మెట్ లేకుండా బయలుదేరుతుంటారు. కానీ ప్రమాదం ముందుగా చెప్పి రాదు. ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం కన్నీళ్లు మిగల్చవచ్చు. ఒక ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయేది ఒక్క వ్యక్తి మాత్రమే కాదు... అతనిపై ఆధారపడిన కుటుంబం మొత్తం జీవితాంతం బాధలో మునిగిపోతుంది.ఒక తండ్రి చనిపోతే పిల్లల భవిష్యత్తు చీకటిలో పడుతుంది. ఒక కొడుకు చనిపోతే తల్లిదండ్రుల ఆశలు కూలిపోతాయి. ఒక భర్తను కోల్పోతే భార్య జీవితం భారమవుతుంది. అందుకే హెల్మెట్ ధరించడం అంటే మన ప్రాణాన్ని మాత్రమే కాదు, మన కుటుంబ ఆనందాన్ని కూడా కాపాడుకోవడం.

**యువతలో పెరుగుతున్న నిర్లక్ష్యం**

నేటి యువతలో చాలామంది హెల్మెట్‌ను ఫ్యాషన్‌కు ఆటంకంగా భావిస్తున్నారు. కొందరు హెయిర్ స్టైల్ పాడవుతుందని, ఇంకొందరు అసౌకర్యంగా ఉందని హెల్మెట్ పెట్టుకోవడం మానేస్తున్నారు. మరికొందరు చేతిలో హెల్మెట్ పట్టుకుని పోలీసులకు కనిపించినప్పుడు మాత్రమే ధరించే పరిస్థితి ఉంది. ఇది చాలా ప్రమాదకరమైన ఆలోచన. హెల్మెట్ పోలీసులు చూసి పెట్టుకోవాల్సిన వస్తువు కాదు... ప్రాణాలను కాపాడుకోవడానికి ధరించాల్సిన భద్రతా సాధనం. జరిమానా తప్పించుకోవడానికి కాదు, కుటుంబానికి సురక్షితంగా చేరుకోవడానికి హెల్మెట్ అవసరం.

### హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలు

హెల్మెట్ ధరించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి:
ప్రమాద సమయంలో తలకు తీవ్ర గాయాలు తగ్గుతాయి
మెదడుకు రక్షణ లభిస్తుంది
మరణాల శాతం గణనీయంగా తగ్గుతుంది
ముఖం, కళ్లకు దుమ్ము, కాలుష్యం నుంచి రక్షణ ఉంటుంది
వర్షం, గాలి ప్రభావం తగ్గుతుంది
రోడ్డు మీద ధైర్యంగా ప్రయాణించగలుగుతారు.

వైద్య నిపుణుల ప్రకారం, సరైన నాణ్యత గల హెల్మెట్ వాడితే ప్రమాదాల్లో ప్రాణనష్టం 70 శాతం వరకు తగ్గే అవకాశం ఉంటుంది.

**నాణ్యమైన హెల్మెట్ అవసరం**

చాలామంది తక్కువ ధరకు దొరికే నాసిరకం హెల్మెట్‌లు కొనుగోలు చేస్తుంటారు. అలాంటి హెల్మెట్‌లు ప్రమాద సమయంలో సరైన రక్షణ ఇవ్వవు. అందుకే తప్పనిసరిగా ఐఎస్ఐ మార్క్ ఉన్న హెల్మెట్‌ను మాత్రమే ఉపయోగించాలి. హెల్మెట్ పెట్టుకోవడమే కాదు, దాని స్ట్రాప్‌ను సరిగ్గా బిగించడం కూడా చాలా ముఖ్యం. లేదంటే ప్రమాద సమయంలో హెల్మెట్ ఊడిపోయే ప్రమాదం ఉంటుంది.

**కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి**

ఇంట్లో ఎవరో ఒకరు మన కోసం ఎదురుచూస్తుంటారు. తల్లి ప్రార్థన, తండ్రి ఆశ, భార్య ప్రేమ, పిల్లల భవిష్యత్తు --- ఇవన్నీ మన ప్రాణంతో ముడిపడి ఉంటాయి. మనం సురక్షితంగా ఇంటికి చేరుకోవడం వాళ్ల ఆనందం. అందుకే ప్రతి ప్రయాణానికి ముందు బైక్ తాళాలు తీసుకునేంత ముఖ్యంగా హెల్మెట్ ధరించే అలవాటు చేసుకోవాలి.

**ప్రభుత్వాలు, పోలీసుల బాధ్యత మాత్రమే కాదు**

రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం ప్రభుత్వ బాధ్యత అయితే, ఆ నియమాలను పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత. ట్రాఫిక్ పోలీసులు జరిమానాలు విధించడం శిక్షించడానికి కాదు, ప్రాణాలను కాపాడటానికే. హెల్మెట్ ధరించడం వల్ల మనమే కాదు, సమాజం కూడా సురక్షితంగా ఉంటుంది.

**ముగింపు**

జీవితం ఒక్కటే... అది అమూల్యం. ఒక చిన్న జాగ్రత్త మన జీవితాన్ని కాపాడగలదు. ప్రమాదం జరిగిన తర్వాత పశ్చాత్తాపపడటం కన్నా, ముందుగానే జాగ్రత్త పడటం మంచిది. కాబట్టి ప్రతి బైక్ రైడర్, ప్రతి పిలియన్ రైడర్ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. మనం మాత్రమే కాదు, మన కుటుంబం కోసం కూడా హెల్మెట్ అవసరం.

*"అమ్మ జన్మనిస్తుంది... హెల్మెట్ మరో జన్మనిస్తుంది."*
*"హెల్మెట్ ధరించండి... సురక్షితంగా ఇంటికి చేరండి."*

అక్షర టైమ్స్ తెలుగు దినపత్రిక
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి గోపగాని పాండు

# పని నిల్.. వేతనాలు ఫుల్..

- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు
- ఉపాధి పనుల్లో కొనసాగుతున్న అవకతవకలు, అక్రమ వసూళ్లపై ద చర్యలు ఉండవా.?



**కుక్కునూరు,మే26.అక్షర టైమ్స్:-**కుక్కునూరు మండలం, తొండిపాక పంచాయితీ మిట్టగూడెం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో జరిగిన అక్రమాల వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారింది. చెరువుల్లో పనులు చేయకుండా ఫోటోలు దిగి తప్పుడు హాజరులు నమోదు చేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన ఘటనపై కుక్కునూరు మండలానికి చెందిన వ్యక్తి మే 14 న సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై గతంలో గ్రామస్తులు ఫిర్యాదు చేయగా..మే 25న సంబంధిత అధికారులు గ్రామానికి వచ్చి విచారణ నిర్వహించారు. విచారణ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ పరిధిలో మిట్టగూడెం గ్రామంలో ఏడు ఉపాధి హామీ కూలీలా గ్రూపులు ఉన్నాయి. మిట్టగూడెం గ్రామ శివారులోని మండవ రామిరెడ్డి చెరువు, కిసరి బాబురావు చెరువు,తీగల కుంట చెరువుల్లో మూడు, నాలుగు ఉపాధి కూలీల గ్రూపులు 4 వారాలు పనులు చేయకుండా ఫోటోలు, వీడియోలు తీసి కూలీల పేర్లపై తప్పుడు హాజరులు నమోదు చేసి డబ్బులు మంజూరు చేయించారు. కొందరు వ్యక్తులు భద్రాచలం, కొత్తగూడెం, హైదరాబాద్ పట్టణాల్లో ఉంటున్న వాళ్ళ పేర్లను ఉపాధి పనులు చేసినట్లుగా చూపి ఫోటోలు, వీడియోలతో నకిలీ హాజరు నమోదు చేసి వారి ఖాతాల్లో వేతనాలు జమ కావడంతో ఆ వేతనాల్లో సగం తీసి తమకు ఇవ్వాలని మెట్లు చెప్పడంతో సగం వేతనం మెట్లకు ఇచ్చినట్లు కూలీలు, చెబుతున్నారు. పనులు చేయకుండా ఫోటోలు, వీడియోలు తీసి తప్పుడు హాజరులు నమోదు చేసి,వేతనాలు పొందిన విషయాన్ని కూలీలే స్వయంగా ఒప్పుకున్నప్పటికీ ప్రభుత్వాన్ని మోసం చేసి అక్రమంగా పొందిన ప్రభుత్వ సొమ్మును రికవరీ చేయడంతో పాటుగా ఉపాధి పనుల్లో అవకతవకలు, అక్రమ వసూళ్లకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్, మెట్లపై ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా లేదా అని వేచి చూడాల్సి ఉంది.

# లక్ష్మి నగర్ అభివృద్ధే లక్ష్యంగా నూతన కమిటీ బాధ్యతల స్వీకారం



**కీసర,మే26.అక్షర టైమ్స్:-** కీసర మండల పరిధిలోని లక్ష్మి నగర్ కాలనీలో నూతన కమిటీ సభ్యుల సత్కార కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాలనీ మాజీ సర్పంచ్ గండి యాదగిరి, కౌన్సిలర్ అభ్యర్థి దిలీప్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దల సమక్షంలో నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన కాలనీ పెద్దలు, ప్రజా ప్రతినిధులు కాలనీ అభివృద్ధికి యువత ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, కాలనీలో తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తామని తెలిపారు. కాలనీలో ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇచ్చారు. యువత, మహిళలు, పెద్దల సహకారంతో లక్ష్మి నగర్ కాలనీని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.నూతన కమిటీలో తక్కల్ల అభిలాష్ అధ్యక్షుడిగా, కుంచపు నాగరాజు ప్రధాన కార్యదర్శిగా, అదేపల్లి శివ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా సుధాకర్, షైక్ ఖాసీమ్, నిర్వహణ కార్యదర్శులుగా ఎం. నవీన్, జె. అరవింద్, సంయుక్త కార్యదర్శులుగా టీ. కొండల్, జి. సురేష్, కార్యదర్శులుగా రెడ్డి నాయక్, శ్రీరాములు, ఖజాంచిగా వి. మల్లేష్ నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

# పీసీసీ చీఫ్,రాష్ట్ర మంత్రులన కలిసిన జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు








**శేరిలింగంపల్లి,మే26.అక్షర టైమ్స్:-ప్రతినిధి :**శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి. జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు కలిసి తెలంగాణ పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, ప్రజాసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ భేటీలో నల్లా సంజీవ్ రెడ్డి , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , చైర్మన్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్,వీరేందర్ గౌడ్, శ్రీదేవి,గిరి,శశిధర్ పట్వార్,గౌస్,రేణుక,శేఖర్ ముదిరాజ్,అలీ,జహంగీర్, రాములు గౌడ్,నరేందర్ గౌడ్,వంశీ,శివ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల విస్తరణ, యువత , మహిళల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అభినందించారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న బృహత్తర కార్యక్రమాలను ప్రజలకి తెలియజేస్తూ పార్టీ నీ పటిష్టంగా తయారు చేయాలని వారు సూచించారు.

# సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు పనులను పరిశీలించిన ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్ టీవీఎస్ఎన్ మూర్తి





**ఒంగోలు,మే 26.అక్షర టైమ్స్:–** ఎస్సీ/ఎస్టీ రూఫ్‌టాప్ సోలార్ పథకం కింద ఒంగోలు రూరల్ సెక్షన్ పరిధిలోని త్రోవగుంట గ్రామంలో జరుగుతున్న సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు పనులను మంగళవారం ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) టీవీఎస్ఎన్ మూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పనుల పురోగతిని సమీక్షించి, సోలార్ ప్యానెల్స్ ఏర్పాటును నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగవంతంగా కొనసాగించాలని ఆదేశించారు. అలాగే విద్యుత్ భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, ప్రతి దశలో సాంకేతిక నిబంధనలు అమలు చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మూగ జీవాల అక్రమ రవాణా చట్టవిరుద్ధం: ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

## 53 ప్రత్యేక బృందాలు ఏర్పాటు



**ఒంగోలు,మే 26.అక్షర టైమ్స్:–**రాబోవు బక్రీద్ పండుగ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాలలో ఎటువంటి మూగజీవాల అక్రమ రవాణా, చట్టవిరుద్ధ వధింపులు జరగకుండా జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రకాశం మరియు మార్కాపురం జిల్లాల స్థాయిలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ పి.శ్రీధర్ ని నోడల్ అధికారిగా నియమించినట్లు వెల్లడించారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ, రెవెన్యూ మరియు ఇతర సంబంధిత శాఖలతో కలిసి ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలు ఏర్పాటుచేసి జిల్లావ్యాప్తంగా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాలు, చెక్‌పోస్టులు, టోల్ గేట్స్, ప్రధాన రహదారులు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, అనుమానాస్పద వాహనాలను పూర్తిగా తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. చట్టవిరుద్ధంగా మూగజీవాలను తరలించడం, అనుమతులు లేకుండా రవాణా చేయడం, జంతు హింసకు పాల్పడడం లేదా నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, కోర్టు మార్గదర్శకాలు మరియు జంతు సంరక్షణ చట్టాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలు, సామాజిక సామరస్యం దెబ్బతినే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతగా వ్యవహరించి, అనుమానాస్పద రవాణా లేదా అక్రమ కార్యకలాపాలపై వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తెలిపారు. పోలీసు వారికి సమాచారం ఇవ్వకుండా చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకుని భౌతికదాడులకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ప్రతి మండలానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు మొత్తం 53 ప్రత్యేక బృందాలను నియమించడం జరిగింది అని తెలిపారు. అదనంగా పట్టణ ప్రాంతాల్లో కూడా ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేశారు. గోవులను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందినప్పుడు పశు సంరక్షణ కార్యకర్తలు పోలీసులతో కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారానే వెళ్లి చర్యలు చేపట్టాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే, అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జాయింట్ యాక్షన్ టీమ్‌లతో పాటు నిరంతరం పోలీసు పెట్రోలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలో మూగజీవాల వధ జరిగిన ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మత సామరస్యానికి భంగం కలగకుండా పండుగలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కమ్యూనల్ సెన్సిటివ్ ప్రాంతాల్లో శాంతి కమిటీ సమావేశాలు నిర్వహించి, ప్రజల సహకారం తీసుకోవాలని, ముఖ్యమైన మసీదులు, సున్నిత ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేయాలని, అసాంఘిక శక్తుల కదలికలపై నిఘా ఉంచి, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, డ్రోన్ కెమెరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా ప్రజలకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. సంతలు, సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలన్నారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని చట్టపరమైన మార్గదర్శకాలను అమలు చేయాలని, పండుగ ప్రశాంతంగా జరిగేలా బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. గోవధ, పశువుల అక్రమ రవాణా పై ఏదైనా సమాచారమును పోలీస్ కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ - 9121102266, 9121102242, డయల్ -112/100, నోడల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్:9121102116 తెలియచేయాలి అని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

# విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

## ఈఈ పాలగిరి. శ్రీనివాసులు

**దర్శి,మే 26.అక్షర టైమ్స్:–**విద్యుత్ శాఖ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఏపీ సిపిడిసిఎల్) పుల్లారెడ్డి సూచనల మేరకు వేసవికాలంలో ఏర్పడిన అధిక ఉష్ణోగ్రతలు, ఈదురు గాలులు మరియు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపాతం నమోదు అవుతున్న సందర్భంలో ఏర్పడుతున్న విద్యుత్ అంతరాయాల పట్ల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాలగిరి. శ్రీనివాసులు డివిజన్ లోని విద్యుత్ శాఖ సిబ్బందిని అప్రమత్తం చేశారు. విద్యుత్ శాఖ సిబ్బంది అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని, అన్ని సెక్షన్ ఆఫీసులలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇవ్వటం జరిగినది. అలాగే ప్రజలందరికీ ఈ క్రింది తెలిపిన సూచనలు పాటించమని పత్రికా ప్రకటన ద్వారా తెలియచేయడం జరిగినది. అవసరం లేని చోట ఫ్యాన్స్, లైట్లు, ఏసీలు తదితర విద్యుత్ ఉపకరణాలను ఆఫ్ చేసి ప్రజలు విద్యుత్ పొదుపుగా వాడాలి. అధిక ఉష్ణోగ్రతలకు, ట్రాన్స్ఫార్మర్ల ప్రాబ్లం వస్తున్నాయి. విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయి. అక్కడక్కడ గాలి, వర్షాలకు తలెత్తుతున్న విద్యుత్ అంతరాయాలను ప్రజలు అర్థం చేసుకోవాలని, సమస్యలు తలెత్తిన యెడల సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియచేయాలని కోరారు. లి ఈదురు గాలుల కారణంగా పలుచోట్ల సమస్యలు తలెత్తినా విద్యుత్ సిబ్బంది వెంటనే అధిక ఉష్ణోగ్రతలోనూ ప్రాణాలు పణంగా పెట్టి పని చేస్తున్నారు. లి ట్రాన్స్ఫార్మర్ కాలిపోతే వెంటనే పునరుద్ధరణ చేస్తున్నాము. ఎక్కడికక్కడ ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచటం జరిగినది. లి విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నెంబర్ మరియు దర్శి డివిజన్ ఎల్ ఎం సి నంబర్ 9491065264 నెఅ ఫోన్ చేసి తెలపాలని లేదా సంబంధిత లైన్మెన్ కి గాని, సంబంధిత సబ్ స్టేషన్ కి గాని, అసిస్టెంట్ ఇంజనీర్ కు గాని వెంటనే తెలియపరచవలెనని కోరారు.

**కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు: –**

దర్శి ఈఈ కార్యాలయం : 9491065 264, అసిస్టెంట్ ఇంజనీర్/దర్శి టౌన్ : 9440812244 ,అసిస్టెంట్ ఇంజనీర్/దర్శి రూరల్ : 9491066759 ,అసిస్టెంట్ ఇంజనీర్/కురిచేడు : 9440817598 ,అసిస్టెంట్ ఇంజనీర్/ ముండ్లమూరు : 9440817511, అసిస్టెంట్ ఇంజనీర్/ తాళ్లూరు : 9440812245 ,అసిస్టెంట్ ఇంజనీర్/ దొనకొండ : 9440812246 ,అసిస్టెంట్ ఇంజనీర్/పొదిలి : 944 0812243 ,అసిస్టెంట్ ఇంజనీర్/ మర్రిపూడి : 9440812368 ,అసిస్టెంట్ ఇంజనీర్/ కొనకలమిట్ల : 9440817502 ,దర్శి సబ్ డివిజన్ కంట్రోల్ రూమ్ : 9441812483,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ దర్శి : 9440817513 ,పొదిలి సబ్ డివిజన్ కంట్రోల్ రూమ్ : 7780420711 ,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ఆపరేషన్ డివిజన్/దర్శి : 9491082095,,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్/ పొదిలి : 9440812208.

# సమ్మర్ స్పెషల్.. మామిడి పళ్లతో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే..



:మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. పండ్లలో రారాజు మామిడి.. వేసవి కోసం అందరూ ఎదురు చూసేది మామిడి పండ్ల కోసమే అంటే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. సమ్మర్ స్పెషల్ మామిడి పండ్లు కేవలం రుచికరంగా ఉండటమే కాకుండా శరీరానికి కూడా అనేక ముఖ్యమైన పోషకాలను అందిస్తాయి. మామిడి పండ్ల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు. మామిడి పండ్లతో జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. మామిడి పండ్లలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది ఉబ్బరం, మలబద్ధకం, అజీర్ణం వంటి జీర్ణ రుగ్మతల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మామిడి పండ్లు తినటం వల్ల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. సీజన్ వ్యాధులు దరిచేరకుండా శరీరానికి మంచి ఇమ్యూనిటి పవర్‌లా పనిచేస్తుంది. మామిడి పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి. గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం రక్తపోటును నియంత్రించడానికి మరియు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థకు తోడ్పడతాయి. అంతేకాదు.. మామిడి పండ్లలో విటమిన్ ఎ ఉంటుంది. ఇది కంటి చూపుకు మేలు చేస్తుంది. మంచి దృష్టికి విటమిన్ ఎ అవసరం. వయస్సు సంబంధిత కంటి వ్యాధులను నివారించడంలో ఇది ఎంతగానో సహాయపడుతుంది. మామిడి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలున్నాయి. ఇది ఫ్రీ రాడికల్స్ ప్రభావాల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. చర్మ కణాలు దెబ్బతినకుండా నివారిస్తుంది. మామిడి పండ్లలో ఉండే ఫైబర్ కంటెంట్ మిమ్మల్ని ఎక్కువ సేపు కడుపు నిండుగా ఉంచడంలో సహాయ పడుతుంది. అయితే, మామిడి పండ్లను ఎల్లప్పుడూ మితంగా తినాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# 3920 మందిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం: ఎంపిడిఓ సత్య ప్రసాద్



**కురిచేడు,మే 26.అక్షర టైమ్స్:–**ఉల్లాస్ అక్షరాంధ్ర రెండో విడత కార్యక్రమంలో కురిచేడు మండల పరిధిలో 3920 మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కురిచేడు ఎంపిడిఓ పి. సత్య ప్రసాద్ కోరారు. ఉల్లాస్ అక్షరాంధ్ర మండల కమిటీ సమన్వయ సమావేశం కురిచేడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సమావేశానికి ఎంపిడిఓ పి. సత్య ప్రసాద్ అధ్యక్షత వహించారు. గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది చేపట్టిన సర్వే ప్రకారం మండలంలోని 11 సచివాలయాల పరిధిలో మొత్తం 7822 మంది చదువు రాని నిరక్షరాస్యులు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వారిలో సగం మందికి ఈ విడతలో చదువు చెప్పించేలా కార్యాచరణ రూపొందించి నట్లు వయోజన విద్య పర్యవేక్షకులు వై. చౌడిరెడ్డి వివరించారు. టార్గెట్ గా నిర్ణయించబడిన వారందర్ని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ లు అక్షరాంధ్ర యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. ఎంపిక చేసిన వాలంటరీ టీచర్లతో జూలై మూడవ వారంలో శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్ లు అందించడంతో పాటు వీడియో పాఠాల ద్వారా వంద గంటల పాటు శిక్షణ ఇస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈవో-2 సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సునీత, పలువురు వెల్ఫేర్ అసిస్టెంట్ లు సమావేశంలో పాల్గొన్నారు.

# డీ న్యూస్ లైవ్ ప్రోగ్రాంలో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## దర్శి అభివృద్ధి నా జెండా - ఎజెండా



**దర్శి,మే 26.అక్షర టైమ్స్:–** డీ టీవీ వారు నిర్వహించిన లైవ్ ప్రోగ్రామ్ లో మంగళవారం సాయంత్రం దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొని నియోజకవర్గం లోని వివిద ప్రాంతాల నుండి కాల్స్ ద్వారా సమస్యలు చెప్పినవారి సమస్యలను శ్రద్ధగా విని సంబదిత అధికారుల తో మాట్లాడి మీ సమస్యలను పరిష్కరిస్తాను అని తెలియజేసినారు.

# బీసీల కుల గణనను డేడికేటెడ్ కమిషన్ సక్రమంగా నిర్వహించాలి: జాడి శ్వేత



**గిద్దలూరు,మే 26.అక్షర టైమ్స్** :డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా బీసీ కులాల జన గణన ను శాస్త్రీయంగా ఎట్టి అవకతవకలకు తావు లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు మార్కాపురం జిల్లా అధ్యక్షురాలు జాడి శ్వేత అన్నారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి రాజీవ్ రంజన్ మిశ్రా కు విజ్ఞాపన పత్రాన్ని ఆమె సమర్పించారు.

# వర్చువల్ మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు,మే 26.అక్షర టైమ్స్:–**గిద్దలూరు పట్టణంలోని శ్రీ తిరుమల కన్వెన్షన్ హాల్ లో బుధ, గురువారాలలో రెండు రోజుల పాటు జరగనున్న వర్చువల్ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మంగళవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ కమిటీ సభ్యులతో మాట్లాడి సాంస్కృతిక కార్యక్రమాలు, అలంకరణ, సభా వేదిక, భోజన వసతులు, త్రాగునీటి సౌకర్యాలు, కార్యక్రమ ఏర్పాట్లు తదితర అంశాల పై చర్చించారు. రేపటి నుండి జరగబోయే వర్చువల్ మహానాడు కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గ మహానాడు పరిశీలకులు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జి. దశరథ ఆచారి మరియు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భారత న్యాయ వ్యవస్థలో సరికొత్త ప్రయోగం

**రంగంలోకి దిగుతున్న 'రోబో జడ్జిలు'!**

**న్యాయ వ్యవస్థలోకి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రవేశం**

**చిన్న నేరాలు, భూ వివాదాల్లో వేగంగా తీర్పులు ఇచ్చేందుకు సన్నాహాలు**

**జడ్జిలకు విదేశాల్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం**

**కోట్లలో పేరుకుపోయిన కేసుల భారం తగ్గించడమే ప్రధాన లక్ష్యం**



దేశంలోని న్యాయ వ్యవస్థలో పేరుకుపోయిన కోట్ల కొద్దీ కేసులకు పరిష్కారం చూపే దిశగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. చిన్నపాటి నేరాలు, భూ వివాదాలు వంటి సాధారణ కేసుల్లో తీర్పులను వేగవంతం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీని ప్రవేశపెట్టనుంది. 'రోబో జడ్జిలు'గా పిలుస్తున్న ఈ కొత్త విధానం, భారత న్యాయ వ్యవస్థ రూపురేఖలనే మార్చే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు.

**ఏమిటీ 'రోబో జడ్జి' విధానం?**

'రోబో జడ్జి' అంటే న్యాయమూర్తి స్థానంలో ఒక రోబో కూర్చుని తీర్పులు చెప్పడం కాదు. కేసులకు సంబంధించిన సమాచారం, పాత రికార్డులు, గతంలో వెలువడిన తీర్పులు వంటి వాటిని ఏఐ టెక్నాలజీ వేగంగా విశ్లేషిస్తుంది. ఈ సమాచారం ఆధారంగా న్యాయమూర్తులు త్వరితగతిన ఒక నిర్ణయానికి రావడానికి ఇది సహాయపడుతుంది. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘనలు, చిన్నపాటి దొంగతనాలు, భూ తగాదాలు వంటి కేసుల విచారణలో ఈ విధానాన్ని ఉపయోగించనున్నారు. దీని ప్రధాన ఉద్దేశం మానవ న్యాయమూర్తులను తొలగించడం కాదు, వారికి సహాయకారిగా ఉంటూ న్యాయ ప్రక్రియను వేగవంతం చేయడమే.

**విదేశాల్లో జడ్జిలకు ప్రత్యేక శిక్షణ**

ఈ ప్రయోగాన్ని విజయవంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించింది. జిల్లా, సెషన్స్ కోర్టుల న్యాయమూర్తులకు ఏఐ వాడకంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే రెండు బృందాలుగా సుమారు 70 నుంచి 80 మంది ఐసీటీ (సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ) అధికారులు, న్యాయమూర్తులు సింగపూర్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఎస్టోనియా, చైనా వంటి దేశాల్లో విజయవంతమైన ఏఐ నమూనాలను అధ్యయనం చేసి, మన దేశ న్యాయ వ్యవస్థకు అనుగుణంగా ఒక స్వదేశీ వ్యవస్థను నిర్మించడం ఈ శిక్షణ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) పర్యవేక్షిస్తోంది.

**ఈ సంస్కరణ అవసరమా?**

ప్రస్తుతం దేశంలోని దిగువ కోర్టుల్లో సుమారు 3.6 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ భారాన్ని తగ్గించేందుకు ఏఐ టెక్నాలజీ ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది. పైలట్ ప్రాజెక్టులు చేపట్టిన ఢిల్లీ, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో కేసుల విచారణ సమయం 30 శాతం వరకు మెరుగుపడినట్లు న్యాయశాఖ అధ్యయనంలో తేలింది. అదేవిధంగా, ఏఐ ఆధారిత డిజిటల్ వ్యవస్థలు వాడిన కోర్టుల్లో రెండేళ్లలో పెండింగ్ కేసులు 15-20 శాతం తగ్గినట్టు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జేడీజీ) నివేదికలు చెబుతున్నాయి. ప్రపంచం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతున్నప్పుడు మనం వెనుకబడి ఉండలేమని, న్యాయ వ్యవస్థలో ఏఐ ప్రవేశం అనివార్యమని ఓ సీనియర్ అధికారి వ్యాఖ్యానించారు. రానున్న రోజుల్లో 'రోబో జడ్జి' అనేది కేవలం ఒక ఆలోచనగా కాకుండా, భారత న్యాయస్థానాల్లో వాస్తవరూపం దాల్చనుంది.

# మార్కెట్ లో కల్తీ పండ్లు, కూరగాయలను ఇలా గుర్తించండి..?



ప్రస్తుతం మార్కెట్‌లో కల్తీ లేకుండా ఏదైనా లభించడం చాలా కష్టంగా మారింది. పండ్లు, కూరగాయల్లో కూడా కల్తీ మొదలైంది. మార్కెట్‌లో లభించే పండ్లు, కూరగాయలను పండించడానికి.. వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. ఈ రసాయనాలు నిండిన కూరగాయలు రుచిగా ఉండవు. అలాగే ఆరోగ్యానికి కూడా మంచివి కావు. అయితే కూరగాయలు కొనుగోలు చేసేటప్పుడు అవి స్వచ్ఛమైనవా..? కాదా .? ఎలా గుర్తించడానికి ఈ చిట్కాలు పాటించండి.

మచ్చలు ఉన్న కూరగాయలను కొనవద్దు....

కూరగాయలను పండించడానికి వాటిని చాలా రోజులు తాజాగా ఉంచడానికి వివిధ రకాల రసాయనాలను ఉపయోగిస్తారు. కూరగాయలు పండించడానికి రసాయనాలు వాడితే వాటిపై కొన్ని మరకలు పడతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అందువల్ల, మచ్చలు ఉన్న కూరగాయలను కొనడం మానుకోవాలి.

పండ్లను గోరుతో గిల్లడం...

కూరగాయ లోపలోకి మీ గోళ్లను తేలికగా గుచ్చండి. కూరగాయలు తాజాగా ఉంటే, గోరు సులభంగా లోపలికి వెళు తుంది. అయితే కూరగాయలు పాతవి లేదా రసాయనంతో నిండి ఉంటే గోరు లోపలికి వెళ్లదు.

వాసన ద్వారా....

తాజా, స్వచ్ఛమైన కూరగాయలను గుర్తించడానికి ఉత్తమ మార్గం వాసన. సేంద్రియ పద్ధతిలో పండించిన కూరగాయలు, పండ్ల వాసన బలంగా ఉంటుంది. రసాయనాలు కలిగిన పండ్లు, కూరగాయల వాసన భిన్నంగా లేదా వాసన లేకుండా ఉంటాయి.

ఇలా కూరగాయల రంగును....

కూరగాయలు తాజాగా కనిపించేందుకు మార్కెట్‌లో వస్తున్న కూరగాయలకు పారాఫిన్ హైడ్రోకార్బన్ రసాయనాలు కలిపి కల్తీ రంగులు వేస్తున్నారు. కూరగాయలు లేదా పండ్లలో కృత్రిమ రంగును గుర్తించడానికి, కాటన్ గుడ్డను కొద్దిగా తేమ చేసి, కూరగాయలు, పండ్లపై రుద్దండి. కూరగాయలు, పండ్లలో కల్తీ రంగు ఉంటే ఆ గుడ్డకు అంటుకుంటుంది. ఈ కథనం ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా మాత్రమే ఇచ్చినది. ఆరోగ్య సమస్యల నివారణకు సంబంధిత వైద్య నిపుణుడిని సంప్రదించడం ఉత్తమం.

## రోజూ రెండు వేప ఆకులను తీసుకుంటే

# ఈ వ్యాధులు పేరు లేకుండా పోతాయి!

వేప ఆకుల ప్రయోజనాలు: వేప చాలా ఆరోగ్యకరమైనది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే రసాయనాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా, వేప ఆకులను నమలడం ద్వారా జీర్ణవ్యవస్థలోని బ్యాక్టీరియాను నయం చేయగల సామర్థ్యం ఉంది, వేప ఆకులను 1 నెల పాటు నమలడం వల్ల శరీరంలో ఎలాంటి మార్పులు సంభవిస్తాయో వివరంగా చూద్దాం.

**రక్తం శుద్ధి అవుతుంది.....**

వేప ఆకులుఇది యాంటీమైక్రోబయల్ మరియు రక్తాన్ని శుద్ధి చేసే లక్షణాలను కలిగి ఉంది, ఇది దాదాపు 140 క్రియాశీల సమ్మేళనాలను కలిగి ఉంటుంది మరియు శరీరంలోని రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది.

**చర్మ కాంతిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల చర్మం మెరుస్తుంది. వేప ఆకుల్లో డిటాక్సిఫైయింగ్ గుణాలు ఉన్నాయి. ఇది చర్మానికి కొత్త మెరుపును ఇస్తుంది, ఇది రక్తాన్ని శుద్ధి చేస్తుంది, దాని ప్రభావం చర్మంపై కనిపిస్తుంది.

**రోగ నిరోధక శక్తిని పెంచుతుంది :**

వేప ఆకులను నమలడం వల్ల శరీరంలోని బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఈ పండులో రెండు వెల్లుల్లి రెబ్బలు మిక్స్ చేసి మధ్యాహ్నం పూట తింటే బ్లడ్ షుగర్ మామూలే!

**సంక్రమణ ప్రమాదాన్ని తగ్గిస్తుంది:**

వేప ఆకులుయాంటీ బాక్టీరియల్మరియు యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇది ఇన్ఫెక్షన్ నుండి శరీరాన్ని రక్షిస్తుంది.

**బరువు తగ్గడం :**

వేప ఆకులను నిరంతరం నమలడం వల్ల శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించడం ద్వారా ఇది నిర్విషీకరణ గుణాలను కలిగి ఉండి త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.



**బ్లడ్ షుగర్ నియంత్రణ:**

వేప ఆకులను చాలా రోజుల పాటు నమలడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని చాలా వరకు నియంత్రిస్తుంది.

**తినడానికి సరైన మార్గం:**

ఖాళీ కడుపుతో వేప ఆకులను నమలడానికి ప్రయత్నించండి.

# యూరిక్ యాసిడ్ ప్యూరిన్ ను తొలగించే తమలపాకు!



తమలపాకులను ఆయుర్వేదంలో ఔషధంగా ఉపయోగిస్తారనే విషయం తెలిసిందే. తమలపాకులో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తమలపాకులను పూజలో, అనేక వ్యాధులను నయం చేయడానికి ఉపయోగిస్తారు. తమలపాకు యూరిక్ యాసిడ్ రోగులకు కూడా మేలు చేస్తుంది. తమలపాకుతో యూరిక్ యాసిడ్ సమస్యను గణనీయంగా నియంత్రించవచ్చు. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న రోగి తమలపాకును ఎలా ఉపయోగించాలో, దాని వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకుందాం?

**యూరిక్ యాసిడ్‌లో తమలపాకును ఎలా ఉపయోగించాలి?**

యూరిక్ యాసిడ్ రోగులు తమలపాకులను మరిగించి తాగవచ్చు. దీని కోసం, సుమారు 2 కప్పుల నీటిని తీసుకుని, అందులో 2-4 తాజా తమలపాకులను జోడించండి. ఇప్పుడు దీన్ని మరిగించి, నీరు సగం కాగానే వడగట్టి తాగాలి. కావాలంటే తమలపాకులను మెత్తగా నూరి దాని రసం తీసి అరకప్పు గోరువెచ్చని నీటిలో కలుపుకుని తాగాలి. దీని వల్ల మీరు చాలా ప్రయోజనం పొందుతారు. అలాగే తమలపాకులను కడిగి తమలపాకులాగా నమిలి తినవచ్చు. దీనితో, ఆకులోని రసం శరీరంలోకి ప్రవేశిస్తుంది.

**తమలపాకులు తినడం వల్ల కలిగే లాభాలు?**

యూరిక్ యాసిడ్‌ను నియంత్రించండి- మీ కిడ్నీలను మెరుగుపరిచే మూలకాలు తమలపాకులలో కనిపిస్తాయి. ఇది మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరం నుండి యూరిక్ ఆమ్లాన్ని తొలగిస్తుంది. ఇవి సహజ మూత్రవిసర్జనగా పనిచేస్తాయి, ఇవి మూత్రం ద్వారా శరీరంలో పేరుకుపోయిన యూరిక్ యాసిడ్‌ను కూడా తొలగిస్తాయి.


వాపును తగ్గిస్తుంది - తమలపాకులు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. తమలపాకులలో పాలీఫెనాల్స్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండే అనేక బయోయాక్టివ్ కాంపౌండ్స్ ఉంటాయి. దీంతో వాపు సమస్య తగ్గుతుంది. శరీరంలో మంట పెరగడం వల్ల, యూరిక్ యాసిడ్ పెరిగే ప్రమాదం కూడా పెరుగుతుంది. తమలపాకుతో కీళ్లనొప్పులు కూడా తగ్గుతాయి.

విటమిన్ ఎ, సి సమృద్ధిగా - విటమిన్ ఎ, విటమిన్ సి తమలపాకులలో లభిస్తాయి. ఇది కాకుండా, యాంటీ ఆక్సిడెంట్లు తమలపాకులలో కూడా కనిపిస్తాయి, ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షించడంలో సహాయపడతాయి. తమలపాకులను తీసుకోవడం వల్ల శరీర కణాలకు నష్టం జరగకుండా చేస్తుంది. యూరిక్ యాసిడ్ తగ్గిస్తుంది.

జీర్ణక్రియ, జీవక్రియను బలపరుస్తుంది - తమలపాకులను ముఖ్యంగా జీర్ణక్రియను మెరుగుపరచడానికి, జీవక్రియను వేగవంతం చేయడానికి ఉపయోగిస్తారు. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. ఆహారం శరీరానికి సరిగ్గా శోషించబడుతుంది. ఈ లక్షణాలన్నీ యూరిక్ యాసిడ్ నియంత్రణలో కూడా సహాయపడతాయి.

## కిడ్నీ సమస్య ఉన్నవాళ్లు


# ఈ ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి..



కిడ్నీలు మన శరీరంలో ఎంతో ముఖ్యమైన అవయవం. ఇవి రక్తంలోంచి వ్యర్థాలను, విషతుల్యాలను వడపోస్తాయి. మూత్రం రూపంలో వ్యర్థాలను, టాక్సిన్స్‌ను బయటకు వెళ్లగొడతాయి.దఅంతేకాదు, మన శరీరంలో యాసిడ్స్, బేస్‌లను స్థాయిలను నియంత్రిస్తాయి. ఇవి రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతాయి. ఎర్రరక్త కణాల ఉత్తత్తిని పెంచే హార్మోన్లనూ కిడ్నీలు తయారు చేస్తాయి. ఎముకలు బలంగా ఉండేలా సహాయపడతాయి. వాటిని సంరక్షించుకోవాలి. కానీ ఏదో రకంగా కిడ్నీ సమస్యలు వచ్చినప్పుడు కొన్ని ఆహార పదార్థాలు అస్సలు తినొద్దు. వాటిలో సోడియం అధికంగా ఉండే ఆహారాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, కార్బోనేటేడ్ పానీయాలు, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారాలు తీసుకోకూడదు. అరటిపండు- అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. కాబట్టి కిడ్నీ రోగులు దీనికి దూరంగా ఉండాలి. కెఫిన్- ఇది కాకుండా కిడ్నీ రోగులు కూడా కెఫిన్‌కు దూరంగా ఉండాలి. శరీరంలో కెఫిన్ ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. దీని వల్ల అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తపోటు పెరిగినప్పుడు, మూత్రపిండాలపై ఒత్తిడి పడుతుంది. అధిక ప్రోటీన్ ఆహారం వాస్తవానికి ప్రోటీన్ మన ఆరోగ్యానికి ముఖ్యమైనది, కానీ అది చాలా ఎక్కువ మన మూత్రపిండాలను దెబ్బతీస్తుంది. ప్రోటీన్లు ఎక్కువగా తినడం వల్ల కిడ్నీపై ఒత్తిడి పడుతుంది. పప్పులు , ఇతర అధిక ప్రోటీన్ల ఆహారాలను పరిమిత పరిమాణంలో మాత్రమే తినండి. ఊరగాయలు- కిడ్నీ రోగులు పొరపాటున కూడా పచ్చళ్లు తినకూడదు. ఊరగాయలలో సోడియం ఎక్కువగా ఉంటుంది, ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుంది. మీరు కిడ్నీ వ్యాధిగ్రస్తులైతే, ఈ అలవాటను మాత్రం నివారించండి.

## భూమిని తాకనున్న భారీ ఉల్క..

# యుగాంతమే అంటున్న ఇస్రో



ఓ భారీ ఉల్క భూమిని తాకనుంది. అదే జరిగితే యుగాంతమే అని ఇస్రో చీఫ్ సోమనాథన్ అంటున్నారు. 2029 ఏప్రిల్ 13న ఒకసారి.. ఆ తర్వాత 2036లో మరోసారి అతి భారీ ఉల్క భూమిని తాకనుందట. ఈ రెండింటిలో ఏది సంభవించినా యుగాంతం జరిగే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. సైబీరియాలోని తుంగుస్కా ప్రాంతంలో 1908లో ఓసారి భారీ ఉల్క పడింది. ఆ సమయంలో 2,200 చదరపు అడుగుల అడవి మొత్తం అంతరించిపోయింది. 8 కోట్ల వృక్షాలు కుప్పకూలిపోయాయి. 2029, 2036లో పడబోయే ఉల్క సైజు 370 మీటర్లు ఉంటుందట. ఉల్క సైజు 10 కిలోమీటర్లు కానీ లేదా అంత కంటే ఎక్కువ సైజు ఉన్నవి భూమికి తాకితే యుగాంతం జరిగే అవకాశాలు చాలా ఎక్కువట. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్పేస్ కేంద్రాలు ఇలాంటి ఉల్కల నుంచి భూగ్రహాన్ని కాపాడేందుకు పరిశోధనలు చేపడుతున్నాయి. వీటికి ఇస్రో కూడా తన వంతు సాయం చేస్తోంది. ఇలాంటి ఉల్కలు భూమిని తగలడం అరుదైనప్పటికీ విధ్వంసం మాత్రం ఘోరంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్కలను ముందే పసిగట్టే టెక్నాలజీని రూపొందిస్తున్నారు.

# పొట్ట రాకూడదా? పొట్టు తియ్యద్దు మరి!



పొట్టు తీయని ధాన్యాల (హోల్ గ్రేయిన్స్)లో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయన్నది తెలిసిందే. ఈ పొట్టు కారణంగానే అవి చాలా నెమ్మదిగా జీర్ణమవుతుంటాయి. అందుకే వాటిల్లోంచి వచ్చే కార్బోహైడ్రేట్లు రక్తంలో నెమ్మదిగా కలుస్తుంటాయి. ఫలితంగా ఒంట్లోకి విడుదలయ్యే చక్కెర మోతాదులూ ఆలస్యమవుతాయి. పొట్టుతీయని వరి విషయంలో ముడి బియ్యం మాదిరిగానే పొట్టు తీయని ఓట్స్, గోధుమ, బార్లీ వంటి వాటిని అలాగే తీసుకోవడం వల్ల పొట్టుతీసిన వాటితో పోలిస్తే తక్కువగా బరువు పెరుగుతారని, అందువల్ల ఇన్సులిన్ విడుదల యంత్రాంగం కూడా నియంత్రితంగా పనిచేస్తూ పూర్తిస్థాయి ఆరోగ్యకరంగా ఉంటుందంటున్నారు పరిశోధకులు 'అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్'లో ప్రచురితమైంది. ఇలా తినడం వల్ల ఊబకాయం తగ్గడంతో పాటు స్థూలకాయంతో వచ్చే అనేక అనర్థాలనూ తగ్గించుకోవచ్చున్నది పరిశోధకుల మాట.


## అందం కోసం బ్యూటీ పార్లర్స్ కే వెళ్లాలా ఏంటి..?

# అవిసె గింజలతో కూడా సాధ్యం..!

అవిసె గింజలు చాలా ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్లే ప్రతి ఇంట్లో వీటిని విరివిగా ఉపయోగిస్తూ ఉంటారు. వీటిలో ఉండే ఓమేగా త్రీ ఫ్యాటీ ఆసిడ్స్ అందాన్ని రెట్టింపు చేయడంలో సహాయపడతాయి. అవిసె గింజలను మూడు నుంచి నాలుగు గంటలు నీటిలో నానబెట్టి అనంతరం పేస్ట్ లాగా తయారు చేసుకోవాలి. దీన్ని ముఖానికి అప్లై చేయడంతో ముఖం అండ్ మెడ అందంగా తయారవుతుంది. అవిస గింజల పేస్ట్ ను లేదా జల్ ను తరచూ మీ చర్మంపై రాసుకోవడం ద్వారా చర్మం బిగుతుగా మారుతుంది. అదేవిధంగా నిత్యం యవ్వనంగా ఉండవచ్చు. అవిస గింజలను రాత్రంతా నీటిలో నానబెట్టి అనంతరం రోజ్ వాటర్ లో కలిపి ఫేస్ ప్యాక్ వేసుకోవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం ద్వారా మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. బయట చర్మంతో పాటు లోపలి చర్మం ఆరోగ్యంగా ఉంటేనే ముఖంపై సహజమైన మెరుపు కనిపిస్తుంది. అవిసె గింజల పొడిని ఒక గుడ్డు తెల్ల సోనాలో కలిపి ఫేస్ ప్యాక్ గా ఉపయోగిస్తే చర్మం లోపల నుంచి ఆరోగ్యంగా మారుతుందని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అదేవిధంగా అవిస గింజల నూనెను ఉపయోగించడంతో మీ జుట్టు బలంగా మారుతుంది కూడా. అదేవిధంగా మెరిసే కురుల కోసం ఈ నూనెను తలచు ఉపయోగించవచ్చు. అవిసె గింజలతో తయారు చేసిన హెయిర్ జెల్ తో జుట్టు కుదుళ్ళు బలంగా తయారవుతాయి. జుట్టు ఒత్తుగా కూడా పెరుగుతుంది. ఇక పచ్చి అవిసె గింజలు రోజు తినడం ద్వారా మీ జుట్టు ఆరోగ్యంగా మెరుగుపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఈ గుణాలు మన జుట్టుకి అండ్ శరీరానికి బాగా తోడ్పడతాయి. అవిస గింజలతో చేసే హెయిర్ ప్యాక్ చుండ్రు సమస్యను తగ్గిస్తుంది. రెండు టేబుల్ స్పూన్ల అవిసె గింజలను పొడి చేసుకుని అందులో 1/2 కప్పు పెరుగు అండ్ నాలుగు చుక్కల నూనె వేసుకుని మీ జుట్టుకు పట్టిస్తే మీ జుట్టు మృదువుగా అండ్ చుండ్రు పోతుంది కూడా. ఇన్ని ఉపయోగాలున్న అవిస గింజలను ప్రతి రోజు కాకపోయినా వారానికి రెండు రోజులు మీ మొఖానికి అండ్ హెయిర్ కి అప్లై చేసి ఈ అద్భుతమైన బెనిఫిట్స్ ని మీ సొంతం చేసుకోండి.



# కొత్త సిమ్ కార్డ్ రూల్స్!..



ఒకే పేరుతో అనేక సిమ్ కార్డులను తీసుకోవడం వల్ల ఇప్పుడు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. టెలికామ్ చట్టంలో పేర్కొన్నదానికంటే కూడా ఎక్కువ సిమ్ కార్డులను తీసుకుంటే భారీ జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. పదేపదే నిబంధనను ఉల్లంఘిస్తే జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుంది. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవచ్చు. ఒక పేరు మీద ఎన్ని సిమ్ కార్డులున్నాయని ఎలా తెలుసుకోవాలి అనే వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం. ఒక వ్యక్తి ఎన్ని సిమ్ కార్డులను తీసుకోవాలి అనే అంశం, వారు ఎక్కడ సిమ్ కార్డు తీసుకుంటున్నారనే దానిపై ఆధారపడి ఉంటుంది. అయితే సాధారణంగా ఒక వ్యక్తి తొమ్మిది సిమ్ కార్డులను తీసుకోవచ్చు. అయితే జమ్మూ & కాశ్మీర్, అస్సాం, ఈశాన్య లైసెన్స్‌డ్ సర్వీస్ ఏరియాలలో అయితే ఒక వ్యక్తి ఆరు సిమ్ కార్డులను మాత్రమే తీసుకోవాలి. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను అమలులోకి తెచ్చింది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ఈ నిబంధనలను ఉల్లంఘించి.. నిర్ణయించిన సంఖ్యకంటే ఎక్కువ సిమ్ కార్డులను కలిగి ఉంటే వారికి జరిమానా విధించే అవకాశం ఉంది. ఆ తరువాత మళ్ళీ ఈ రూల్ అతిక్రమిస్తే మొదటిసారి నేరానికి రూ. 50000 వరకు జరిమానా విధిస్తారు. ఆ తరువాత మళ్ళీ రిపీట్ అయితే.. రూ. 2 లక్షల జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలుపాలయ్యే అవకాశం కూడా ఉంది. కొత్త టెలికమ్యూనికేషన్స్ యాక్ట్ 2023 ప్రకారం.. మోసం, చీటింగ్ చేయడానికి సిమ్ కార్డులను ఉపయోగిస్తే, అటువంటి వారికి 3 సంవత్సరాలు జైలు శిక్ష, రూ. 50000 జరిమానా విధిస్తారు. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష, జరిమానా రెండూ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి పేరు మీద ఎన్ని సిమ్

# ఎస్‌బీఐ ఖాతాదారులకు గుడ్ న్యూస్

## సమ్మె వాయిదా, బ్యాంకింగ్ సేవలు యథావిధి

## ఈరోజు మీరు చేయాల్సిన పనులేంటి




దేశవ్యాప్తంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌లు ఈరోజు, మే 26న యథావిధిగా పనిచేస్తున్నాయి. ప్రతిపాదిత సమ్మె వాయిదా పడటంతో కోట్లాది మంది ఖాతాదారులకు పెద్ద ఊరట లభించింది. దాదాపు అన్ని బ్యాంకింగ్ సేవలు ఇప్పుడు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి. మీ ఆర్థిక లావాదేవీల కోసం ఎలాంటి ఆందోళన లేకుండా నేరుగా మీ బ్రాంచ్‌కు వెళ్లవచ్చు.ఆన్‌లైన్ బ్యాంకింగ్ వ్యవస్థలు, ఏటీఎంలు దేశవ్యాప్తంగా సాఫీగా నడుస్తున్నాయి. తక్షణ నగదు బదిలీ కోసం మీరు ఎప్పుడైనా యూపీఐ సేవలను వాడుకోవచ్చు. నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవలు కూడా అందుబాటులోనే ఉన్నాయి. ఈ డిజిటల్ సదుపాయాల వల్ల బ్యాంకుకు వెళ్లకుండానే మీ పనులు పూర్తి చేసుకోవచ్చు. దీనివల్ల బ్యాంకుల్లో క్యూలో నిలబడాల్సిన అవసరం కూడా ఉండదు.సమ్మె రద్దు కావడంతో చెక్కుల క్లియరెన్స్ ప్రక్రియ ఎప్పటిలాగే కొనసాగుతుంది. ముఖ్యంగా ఈఎంఐ చెల్లింపులు సకాలంలో జరగడానికి ఇది చాలా కీలకం. చెక్కులు క్లియర్ కావడంలో ఆలస్యమైతే పెనాల్టీలు పడటమే కాకుండా క్రెడిట్ స్కోర్ కూడా దెబ్బతినే అవకాశం ఉంది. కాబట్టి, ఆటో-డెబిట్ చెల్లింపుల కోసం మీ ఖాతాలో తగినంత నగదు ఉండేలా చూసుకోండి. మీ ఈఎంఐ షెడ్యూల్‌ను సరిగ్గా పాటించడం వల్ల అనవసరమైన అదనపు ఛార్జీల భారం తప్పుతుంది.

| | |
|---|---|
| యూపీఐ, నెఫ్ట్ బదిలీలు | పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి |
| ఆర్‌టీజీఎస్, ఐఎంపీఎస్ సేవలు | పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయి |
| నగదు, చెక్కు సేవలు | యథావిధిగా కొనసాగుతున్నాయి |

చాలా రాష్ట్రాల్లో బ్యాంకింగ్ కార్యకలాపాలు సాధారణంగానే ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్థానిక సెలవులు ఉండవచ్చు. త్రిపురలోని ఖాతాదారులు బ్రాంచ్‌కు వెళ్లే ముందు స్థానిక పనివేళలను ఒకసారి చెక్ చేసుకోవడం మంచిది. బ్యాంకులు తెరిచే ఉన్నప్పటికీ, ఈరోజు రద్దీ కాస్త ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. సమ్మె వార్తల నేపథ్యంలో పెండింగ్ పనుల కోసం జనం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది కాబట్టి, సీనియర్ సిటిజన్లు మధ్యాహ్నం వేళల్లో వెళ్తే రద్దీ నుంచి తప్పించుకోవచ్చు.మీ పొదుపు, పెట్టుబడులను సమీక్షించుకోవడానికి ఈరోజు మంచి సమయం. ఎస్‌బీఐ ప్రస్తుతం సీనియర్ సిటిజన్లు, మహిళా ఇన్వెస్టర్ల కోసం ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తోంది. అలాగే మీ బ్యాంక్ ఖాతాను పోస్టాఫీసు పొదుపు పథకాలతో కూడా అనుసంధానించుకోవచ్చు. సురక్షితమైన రాబడి కోసం ఎఫ్‌డీలు ఎప్పుడూ మంచి ఆప్షన్. మీ అవసరానికి తగ్గట్టుగా సరైన కాలపరిమితిని ఎంచుకుని మెరుగైన వడ్డీని పొందండి.తాజా అప్‌డేట్స్ కోసం బ్యాంక్ అధికారిక మొబైల్ యాప్‌ను వాడుతూ ఉండండి. మీ లావాదేవీలకు సంబంధించిన డిజిటల్ రికార్డులను భద్రపరుచుకోవడం మంచి ఆర్థిక అలవాటు. ఈరోజు మీ బ్యాంకింగ్ పనులను పూర్తి చేసుకోవడం ద్వారా మీ ఆర్థిక ప్రణాళికలు సజావుగా సాగుతాయి. ఎస్‌బీఐ నెట్‌వర్క్ అంతటా మీ నగదు సురక్షితంగా ఉంటుంది, సేవలు నిరంతరాయంగా అందుతాయి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మీ ఆర్థిక వ్యవహారాలను ప్రశాంతంగా చక్కబెట్టుకోవచ్చు.

# ఇంట్లో సిగరెట్ కాలుస్తున్నారా.. మీ పిల్లల ఆరోగ్యం ప్రమాదంలో ఉన్నట్టే!

## ప్యాసివ్ స్మోకింగ్‌తో చిన్నారుల ఆరోగ్యానికి తీవ్ర నష్టం

## ఇంట్లో పొగతాగడం వల్ల పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు అధికం

## కిటికీ దగ్గర తాగినా ప్రమాదం తప్పదంటున్న వైద్య నిపుణులు

## బట్టలు, ఫర్నిచర్‌పై నిలిచే 'థర్డ్ హ్యాండ్ స్మోక్' మరింత ప్రమాదకరం



ఇల్లు... పిల్లలకు అత్యంత సురక్షితమైన ప్రదేశం. తల్లి వంటగదిలో చేసే వంటల సువాసన, పాత సోఫాలో దొరికే వెచ్చదనం, తల్లిదండ్రుల ఆప్యాయత... ఇవన్నీ వారికి భద్రతను ఇస్తాయి. కానీ, అదే ఇంట్లో సిగరెట్ పొగ రూపంలో ఓ నిశ్శబ్ద హంతకి వారి ఆరోగ్యాన్ని కబళిస్తోంది. సిగరెట్ ఆర్పేసినా దాని ప్రభావం గోడలు, కర్టెన్లలో నిలిచిపోయి చిన్నారుల ఊపిరితిత్తులను దెబ్బతీస్తోంది.భారత్‌లో పొగాకు వాడకం ఇప్పటికీ ఓ పెద్ద సవాలుగా ఉంది. గ్లోబల్ అడల్ట్ టొబాకో సర్వే ప్రకారం, లక్షలాది మంది భారతీయులు ఇళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో ప్యాసివ్ స్మోకింగ్‌కు గురవుతున్నారు. దీనివల్ల తీవ్రంగా నష్టపోతున్నది చిన్నారులే. రాత్రి పూట పిల్లలు దగ్గితే 'బలహీనంగా ఉన్నార'ని, తరచూ ఛాతీ ఇన్ఫెక్షన్లు వస్తే 'వాతావరణం మారడం వల్లే' అని చాలామంది సరిపెట్టుకుంటారు. కానీ, అసలు సమస్య ఇంట్లోనే ఉందని గ్రహించలేకపోతున్నారు.ప్యాసివ్ స్మోకింగ్ అంటే కేవలం పొగ దగ్గర ఉండటం కాదని, పొగతాగని వారు ఇతరులు వదిలిన పొగను పీల్చడమని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మరెంగో ఏషియా హాస్పిటల్స్ మెడికల్ ఆంకాలజీ విభాగాధిపతి డాక్టర్ (బ్రిగేడియర్) ఏకే ధర్ మాట్లాడుతూ... "ప్రపంచవ్యాప్తంగా ఏటా 60 లక్షల మంది పొగాకు సంబంధిత కారణాలతో మరణిస్తున్నారు. ఇందులో 50 లక్షల మంది ప్రత్యక్షంగా పొగతాగడం వల్ల చనిపోతుంటే, మరో 5 లక్షల మంది ప్యాసివ్ స్మోకింగ్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు" అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 శాతం మంది పిల్లలు ప్యాసివ్ స్మోకింగ్‌కు గురవుతున్నారని ఆయన వివరించారు. చాలామంది కిటికీ దగ్గర, బాల్కనీలో లేదా పిల్లలు లేనప్పుడు సిగరెట్ తాగితే ప్రమాదం లేదనుకుంటారు. కానీ అది అపోహ మాత్రమేనని రాజీవ్ గాంధీ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్ కన్సల్టెంట్ డాక్టర్ కపిల్ గోయల్ హెచ్చరించారు. "పొగాకు పొగలోని విషపూరిత కణాలు, క్యాన్సర్ కారకాలు బట్టలు, ఫర్నిచర్, కర్టెన్ల వంటి వాటిపై పేరుకుపోతాయి. వీటిని 'థర్డ్ హ్యాండ్ స్మోక్' అంటారు. నేలపై ఆడుకునే పిల్లలు, వస్తువులను తాకినప్పుడు ఈ రసాయనాలు వారి శరీరంలోకి సులభంగా చేరతాయి" అని ఆయన వివరించారు.గాలిలో కనిపించే పొగ కన్నా ఇది మరింత ప్రమాదకరమని బీఎల్‌కే మ్యాక్స్ హాస్పిటల్ పల్మనాలజీ విభాగాధిపతి డాక్టర్ సందీప్ నాయర్ తెలిపారు. ఎగ్జాస్ట్ ఫ్యాన్ కింద పొగతాగినా విష కణాలు గదులంతా వ్యాపించి సోఫాలు, పరుపులపై స్థిరపడతాయని, ఆడుకునే క్రమంలో పసిపిల్లలు వాటిని పీల్చడం లేదా మింగడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.పిల్లల ఊపిరితిత్తులు ఇంకా అభివృద్ధి చెందుతూ ఉంటాయి. పెద్దలతో పోలిస్తే వారి శ్వాస వేగం ఎక్కువగా ఉండటం వల్ల, శరీర బరువుకు తగినట్లుగా ఎక్కువ విష పదార్థాలను పీలుస్తారు. "పిల్లలు పెద్దలకు చిన్న రూపాలు కాదు. ప్యాసివ్ స్మోకింగ్ వల్ల వారిలో తీవ్రమైన ఆస్తమా, పదేపదే ఛాతీ ఇన్ఫెక్షన్లు, న్యుమోనియా వంటి సమస్యలు వస్తాయి" అని డాక్టర్ సందీప్ నాయర్ హెచ్చరించారు.టిలేషన్ లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. పెద్దలను గౌరవించే సంప్రదాయం కారణంగా, ఇంట్లో పొగతాగే వారిని ఎవరూ ప్రశ్నించలేని పరిస్థితి ఉంటుంది. పిల్లల పోషణ, చదువుల కోసం వేలకు వేలు ఖర్చుపెట్టే కుటుంబాలు, తెలియకుండానే రోజూ వారిని పొగాకు విషానికి గురిచేస్తున్నాయి.ప్యాసివ్ స్మోకింగ్ నివారణకు పాక్షిక చర్యలు పనిచేయవని నిపుణులు తేల్చిచెబుతున్నారు. ఎయిర్ ఫ్రెషనర్లు విష రసాయనాలను తొలగించలేవు. ఫ్యాన్లు పొగను ఒకచోటి నుంచి మరోచోటికి వ్యాపింపజేస్తాయి. అందుకే ఇంటిని, కారును పూర్తిగా పొగ రహిత ప్రదేశాలుగా మార్చడమే ఏకైక పరిష్కారం. ఇంట్లో ఎవరూ పొగతాగకుండా చూడటం, పొగతాగే అలవాటు ఉన్నవారు దాన్ని మానేయడానికి సహాయం కోరడం చాలా ముఖ్యం. ఎందుకంటే, పిల్లలు తాము పీల్చే గాలిని ఎంచుకోలేరు. పెద్దలే వారి కోసం దాన్ని ఎంపిక చేస్తారు.

# దేశవ్యాప్తంగా మరోసారి సీఎన్జీ ధరల పెంపు

## 11 రోజుల్లో కేజీకి రూ.6 భారం

## మే 15 తర్వాత నాలుగోసారి సీఎన్జీ ధరల పెంపు

## ఢిల్లీలో కేజీ సీఎన్జీ ధర రూ.83.09కు చేరిక

## హర్మూజ్ జలసంధి ఉద్రిక్తతలు, ఇరాన్ యుద్ధ ప్రభావమే కారణమంటున్న సంస్థలు




దేశవ్యాప్తంగా కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరలను చమురు మార్కెటింగ్ సంస్థలు మరోసారి పెంచాయి. కిలోకు రూ.2 చొప్పున ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. తాజా పెంపు మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో కేజీ సీఎన్జీ ధర రూ.83.09కు చేరింది. గత 15 రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ధరల పెంపు కావడం గమనార్హం. ఇప్పటికే మే 15న కిలోకు రూ.2, మే 18న రూ.1, మే 23న మరో రూ.1 చొప్పున జచీ+ ధరలు పెరిగాయి. తాజా పెంపుతో కలిపి గత 11 రోజుల్లోనే కేజీ సీఎన్జీపై మొత్తం రూ.6 భారం పడింది. వరుస ధరల పెంపులతో సీఎన్జీ వాహనదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా సహజవాయువు, ముడి చమురు ధరల్లో అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర అస్థిరత కొనసాగుతోంది. ముఖ్యంగా హర్మూజ్ జలసంధిలో సరఫరా అంతరాయాలు, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ఇరాన్ యుద్ధ ప్రభావంతో చమురు, గ్యాస్ మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే చమురు మార్కెటింగ్ సంస్థలు వరుసగా ధరలు పెంచుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సీఎన్జీ ధరల పెంపుతో ప్రధానంగా క్యాబ్ సేవలు, ఆటోరిక్షాలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రంగాలపై ప్రభావం పడనుంది. ముఖ్యంగా ఢిల్లీ వంటి నగరాల్లో భారీ సంఖ్యలో బస్సులు, క్యాబ్‌లు సీఎన్జీపై ఆధారపడుతున్నాయి. దీంతో నిర్వహణ వ్యయాలు గణనీయంగా పెరగనున్నాయి. ఈ అదనపు భారం చివరికి ప్రయాణికులపై పడే అవకాశముంది.ఇక మరోవైపు పెట్రోల్, డీజిల్ ధరలూ వరుసగా పెరుగుతుండటం సామాన్యులకు మరింత కష్టంగా మారింది. సోమవారం పెట్రోల్, డీజిల్ ధరలను కూడా చమురు సంస్థలు మరోసారి పెంచాయి. రెండు వారాల వ్యవధిలో ఇది నాలుగో పెంపు. తాజా సవరణ తర్వాత ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12కు చేరగా, డీజిల్ ధర రూ.95.20గా నమోదైంది. కోల్‌కతాలో పెట్రోల్ ధర రూ.113.51కు, డీజిల్ ధర రూ.99.82కు పెరిగింది. ముంబయిలో పెట్రోల్ లీటరు రూ.111.21 కాగా, డీజిల్ రూ.97.83కు చేరింది. చెన్నైలో పెట్రోల్ ధర రూ.107.77, డీజిల్ ధర రూ.99.55గా నమోదైంది. దేశవ్యాప్తంగా అన్ని ప్రధాన నగరాల్లోనూ ఇంధన ధరలు పెరగడం ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపుతోంది.ఇటీవల వరుసగా జరిగిన పెంపులను పరిశీలిస్తే, మే 15న పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.3 చొప్పున పెంపు చేశారు. ఆ తర్వాత మే 19న మరో 90 పైసలు పెంచగా, మే 23న పెట్రోల్‌పై 87 పైసలు, డీజిల్‌పై 91 పైసలు పెరిగాయి. ఇప్పుడు మరోసారి ధరలు పెరగడంతో రవాణా రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ఇంధన ధరల పెరుగుదలతో లాజిస్టిక్స్ ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. ట్రక్కులు, గూడ్స్ వాహనాల నిర్వహణ వ్యయాలు అధికమవడంతో నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చు పెరుగుతుంది. ఫలితంగా కూరగాయలు, పాలు, ధాన్యాలు, ఇతర అవసర వస్తువుల ధరలపైనా ప్రభావం పడే అవకాశముందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ద్రవ్యోల్బణంపై కూడా ఈ ప్రభావం కనిపించవచ్చని భావిస్తున్నారు.అయితే వినియోగదారులపై భారం తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతంలో మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు అధికారులు గుర్తుచేశారు. దీని వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల ఆదాయ నష్టం వచ్చినప్పటికీ వినియోగదారులను రక్షించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ అంతర్జాతీయ మార్కెట్లో కొనసాగుతున్న అనిశ్చిత పరిస్థితులు, ముడి చమురు ధరల హెచ్చుతగ్గులు, గ్యాస్ సరఫరా ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో సమీప భవిష్యత్తులో ఇంధన ధరలు మరింత పెరిగే అవకాశాన్ని నిపుణులు కొట్టిపారేయడం లేదు. దీంతో సామాన్య ప్రజలు, వాహనదారులు, రవాణా రంగం మరింత ఆందోళన చెందుతోంది.

# జీతం పెరిగితే కష్టాలు తీరవు.. బెంగళూరులో బతకాలంటే ఈ చిన్న మార్పులు చేయాల్సిందే!



ఈ రోజుల్లో బెంగళూరు లాంటి మెట్రో సిటీలో ఉద్యోగం చేయడం ఎంత క్రేజీగా ఉంటుందో.. నెలాఖరు వచ్చేసరికి ఖర్చుల లెక్కలు చూసుకుంటే అంతకంటే ఎక్కువ టెన్షన్ పుడుతుంది. ఐటీ హబ్‌గా పిలవబడే ఈ సిటీలో ఇళ్ల అద్దెలు, ఆటో ఛార్జీలు, వీకెండ్ పార్టీల ఖర్చులు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎంత సంపాదించినా జీతం ఎటు పోతుందో తెలియక చాలా మంది తలలు పట్టుకుంటున్నారు. సరిగ్గా ఇలాంటి టైమ్‌లోనే అక్షయ్ సీఎన్ అనే బెంగళూరు యువకుడు ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసిన కొన్ని టిప్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. "ఎక్కువ జీతం వస్తేనే ఆర్థిక సమస్యలు తీరవు.. మంచి అలవాట్లు ఉంటేనే డబ్బు మిగులుతుంది" అంటూ తను పాటించిన 7 సూత్రాలను అందరితో పంచుకున్నాడు.అక్షయ్ చేసిన మొదటి, అతిపెద్ద మార్పు ఏంటో తెలుసా ఆఫీస్ పక్కనో లేదంటే అందరూ మెచ్చే హైఫై ఏరియాలోనే ఇల్లు తీసుకోవాలనే రూల్ మార్చుకున్నాడు. దానికి బదులు మెట్రో స్టేషన్‌కు దగ్గరగా ఉండే ప్రాంతంలో ఇల్లు అద్దెకు తీసుకున్నాడు. మొదట్లో అక్కడ రెంట్ కొంచెం ఎక్కువ అనిపించినా, లాంగ్ రన్‌లో అది అతనికి చాలా డబ్బు మిగిల్చింది. ప్రతిరోజూ ట్రాఫిక్‌లో ఇరుక్కుపోకుండా, ఆటోల కోసం వందల రూపాయలు తగలేయకుండా మెట్రోలో హ్యాపీగా ప్రయాణించడం స్టార్ట్ చేశాడు. దీనివల్ల డబ్బుతో పాటు మానసిక ప్రశాంతత కూడా దొరికిందని చెప్తున్నాడు అక్షయ్.మనం చాలాసార్లు 50, 100 ఖర్చులే కదా అని లైట్ తీసుకుంటాం. కానీ, బెంగళూరు (దీవఅస్త్రుశ్రీబతీబ) లాంటి నగరాల్లో ఈ సౌకర్యాలే మన జేబులు ఖాళీ చేస్తున్నాయి. 10 నిమిషాల్లో వచ్చే క్విక్ డెలివరీలు, రోజువారీ ఆటో రైడ్స్, అవసరం లేకపోయినా కట్టే ఆన్‌లైన్ సబ్‌స్క్రిప్షన్లు.. ఇవన్నీ కలిపితే నెలాఖరుకు ఒక పెద్ద అమౌంట్ అయిపోతుందని అక్షయ్ గుర్తుచేశాడు. బద్ధకాన్ని పక్కన పెట్టి, ఈ చిన్న చిన్న ఖర్చులను కంట్రోల్ చేయడం వల్ల చాలా ఈజీగా మనీ సేవ్ చేయొచ్చని అంటున్నాడు.ప్లానింగ్ లేని వీకెండ్స్ వద్దు బాబోయ్!చాలా మంది ఐటీ ఉద్యోగులు శని, ఆదివారాలు వస్తే చాలు.. ఎలాంటి ప్లాన్ లేకుండా బయటకు వెళ్ళిపోతుంటారు. కనిపించిన కాఫీ షాపుల్లో దూరడం, పబ్బులు, రెస్టారెంట్ల చుట్టూ తిరగడం వల్ల జీతంలో సగం డబ్బులు అక్కడే కరిగిపోతాయి. అందుకే అక్షయ్ తన వీకెండ్స్‌ని ముందే ప్లాన్ చేసుకోవడం అలవాటు చేసుకున్నాడు. ఎక్కడికి వెళ్లాలి, ఎంత ఖర్చు పెట్టాలి అనే దానిపై ఒక క్లారిటీ ఉంటే అనవసరపు ఖర్చులు దానంతట అవే తగ్గిపోతాయి.బెంగళూరు వర్క్ కల్చర్‌లో ఒక రకమైన పీర్ ప్రెజర్ (తోటి ఉద్యోగుల ఒత్తిడి) ఉంటుంది. పక్క సీట్లో ఉన్నవాడు కొత్త ఐఫోన్ కొన్నాడనో, లేటెస్ట్ స్మార్ట్ వాచ్ పెట్టుకున్నాడనో మనం కూడా అనవసరంగా గ్యాడ్జెట్స్ అప్‌గ్రేడ్ చేస్తూ ఉంటాం. ట్రెండ్ కోసం ప్రాకులాడటం బంద్ చేస్తే మీ అకౌంట్ సేఫ్‌గా ఉంటుంది. అలాగే ప్రతిరోజూ హోటల్ ఫుడ్, ఆన్‌లైన్ ఆర్డర్లపై ఆధారపడకుండా, ఇంట్లోనే వండుకోవడం అలవాటు చేసుకున్నాడు అక్షయ్. ఇది అతని ఆరోగ్యంతో పాటు బ్యాంక్ బ్యాలెన్స్‌ను కూడా అద్భుతంగా పెంచేసింది.లైఫ్‌స్టైల్‌ను మార్చుకోకుండా, కాంప్రమైజ్ అవ్వకుండా కేవలం ఈ 7 చిన్న మార్పులతో బెంగళూరు (దీవఅస్త్రుశ్రీబతీబ) లాంటి కాస్ట్లీ సిటీలో కూడా హ్యాపీగా డబ్బులు మిగుల్చుకోవచ్చని అక్షయ్ నిరూపించాడు. నెటిజన్లు కూడా "నువ్వు చెప్పింది నూటికి నూరు పాళ్ళు నిజం బ్రదర్.. మేము కూడా ఇదే ఫాలో అవుతాం" అంటూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. మరి ఇంకెందుకు ఆలస్యం, ఈ టిప్స్ మీరు కూడా ట్రై చేయండి!

# ఆధార్ కీలక నిర్ణయం.. పాత 'ఎమ్ఆధార్' యాప్ బంద్

## అందుబాటులోకి క్యూఆర్ కోడ్, ఫేస్ అథెంటికేషన్

## బయోమెట్రిక్ డేటాను లాక్ చేసే వెసులుబాటు

## ఉచిత ఆధార్ అప్‌డేట్ గడువు పెంపు




స్మార్ట్‌ఫోన్లలో ఆధార్ సేవలను ఉపయోగించే పౌరుల కోసం కేంద్ర ప్రభుత్వం కీలక మార్పును ప్రకటించింది. ఇప్పటివరకు అందుబాటులో ఉన్న పాత 'ఎమ్-ఆధార్' యాప్‌ను త్వరలోనే పూర్తిగా నిలిపివేయనున్నారు. దీని స్థానంలో మరింత భద్రత, ఆధునిక ఫీచర్లతో కూడిన సరికొత్త 'ఆధార్' యాప్‌ను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) అధికారికంగా అందుబాటులోకి తెచ్చింది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు వెంటనే కొత్త యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రభుత్వం కోరింది.పాత యాప్‌లో లాగిన్ లేదా అథెంటికేషన్ సమయంలో యూజర్ల పూర్తి వివరాలు స్క్రీన్‌పై కనిపించేవి. కానీ ఈ కొత్త యాప్‌లో డేటా ప్రైవసీకి అత్యంత ప్రాధాన్యమిచ్చారు. హోటళ్లు, ఆసుపత్రులు లేదా ప్రభుత్వ కార్యాలయాల్లో వెరిఫికేషన్ కోసం ఇకపై పూర్తి వివరాలను చూపించాల్సిన అవసరం లేదు. కేవలం యాప్‌లోని సురక్షిత క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అవసరమైన సమాచారాన్ని మాత్రమే షేర్ చేయవచ్చు. అంతేకాకుండా కేవలం ఎస్ఎంఎస్ ఓటీపీలపైనే ఆధారపడకుండా రక్షణ కోసం ఫేస్ అథెంటికేషన్ (ఫేస్ ఐడీ), బయోమెట్రిక్ లాక్ వంటి అదనపు భద్రతా లేయర్లను ఇందులో చేర్చారు. వినియోగదారులు తమ వేలిముద్రలు లేదా ఐరిస్ డేటాను యాప్ ద్వారానే లాక్ లేదా అన్‌లాక్ చేసుకోవచ్చు.గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి అధికారిక 'ఋఖఐస్త్రుఋఖతీ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.యాప్ ఓపెన్ చేసి మీకు నచ్చిన భాషను ఎంచుకోవాలి. ఆ తర్వాత మీ ఆధార్ కార్డ్‌కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేయాలి.మీ మొబైల్ నంబర్‌కు వచ్చే ఓటీపీని ఎంటర్ చేసి వెరిఫై చేయాలి. సెటప్ ప్రక్రియలో భాగంగా కొన్నిసార్లు ఫేస్ అథెంటికేషన్ కూడా అడగవచ్చు.యాప్ సెక్యూరిటీ కోసం ఒక సురక్షితమైన పిన్ నంబర్‌ను క్రియేట్ చేసుకోవాలి లేదా బయోమెట్రిక్ అన్‌లాక్ ఎనేబుల్ చేసుకోవాలి.చివరగా ఆధార్ నంబర్‌ను జోడించి మరో ఓటీపీతో ప్రక్రియను పూర్తి చేయాలి.యాప్ మార్పుతో పాటు ఆధార్ వినియోగదారులకు యూఐడీఏఐ మరో తీపి కబురు అందించింది. 'మైఆధార్' పోర్టల్‌లో ఉచితంగా ఐడెంటిటీ, అడ్రస్ డాక్యుమెంట్లను ఆన్‌లైన్ ద్వారా అప్‌డేట్ చేసుకునే గడువును పొడిగించింది. నిజానికి ఈ ఉచిత సేవలు 2026 జూన్ 15 వరకే అందుబాటులో ఉండాల్సి ఉంది. కానీ తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పౌరులు తమ వివరాలను 2027 జూన్ 14 వరకు ఎలాంటి రుసుము లేకుండా అప్‌డేట్ చేసుకోవచ్చు.








## ఈ వారం ఓటీటీల్లో ఎంటర్‌టైన్‌మెంట్ జాతర..

**ధనుష్ 'కర' నుంచి సత్య 'జెట్లీ' వరకు భారీ లైనప్!**

సినిమా ప్రేమికులకు ఈ వారం ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు పూర్తి స్థాయి వినోదాన్ని అందించేందుకు సిద్ధమయ్యాయి. యాక్షన్ ఎంటర్‌టైనర్లు, క్రైమ్ థ్రిల్లర్లు, హారర్ కథలు, వెబ్ సిరీస్‌లు, డాక్యుమెంటరీలు ఇలా విభిన్న జానర్లతో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. మే 25 నుంచి మే 31 వరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ కానున్న సినిమాలు, సిరీస్‌లు మంచి ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

ధనుష్ 'కర'పై భారీ ఆసక్తి

ఈ వారం ప్రేక్షకుల దృష్టిని ఎక్కువగా ఆకర్షిస్తున్న చిత్రం కోలీవుడ్ స్టార్ ధనుష్ నటించిన 'కర'. దర్శకుడు విఘ్నేష్ రాజా తెరకెక్కించిన ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో మమితా బైజు కథానాయికగా నటించారు. థియేటర్లలో మిక్స్‌డ్ టాక్ అందుకున్నప్పటికీ ధనుష్ నటనకు మంచి స్పందన వచ్చింది. ముఖ్యంగా యాక్షన్ ఎపిసోడ్స్, క్లైమాక్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ చిత్రం మే 28 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

'లీడర్'తో వస్తున్న శరవణన్

ప్రముఖ వ్యాపారవేత్త, నటుడు లెజెండ్ శరవణన్ నటించిన 'లీడర్' కూడా ఈ వారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఆర్ఎస్ దురై సెంథిల్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాయల్ రాజ్‌పుత్, ఆండ్రియా, శ్యామ్, లాల్, బాహుబలి ప్రభాకర్ కీలక పాత్రలు పోషించారు. యాక్షన్ ప్రధానంగా రూపొందిన ఈ చిత్రం మే 29 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో అందుబాటులోకి రానుంది.

ఓటీటీలోకి వచ్చిన సత్య 'జెట్లీ'

కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి ప్రధాన చిత్రం 'జెట్లీ' ఇప్పటికే ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. దర్శకుడు రితేష్ రానా తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో వెన్నెల కిశోర్, అజయ్, వైవా హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన ఈ సినిమా ఇప్పుడు జియో హాట్‌స్టార్‌లో కొత్త ప్రేక్షకులను ఆకర్షించేందుకు సిద్ధమైంది.

## స్టార్ హీరోతో ఆగిపోయిన మూవీ.. దెబ్బకు 9 సినిమాల నుంచి అవుట్..



సినీ రంగుల గ్లామర్ ప్రపంచంలో నటిగా ఓ గుర్తింపు తెచ్చుకోవడం అంత సులభమేమి కాదు. ఎన్నో సవాళ్లు.. మరెన్నో అడ్డంకులు దాటుకుని వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్న తారలు చాలా మంది ఉన్నారు. అలాగే కెరీర్ మొదట్లోనే ఐరెన్ లెగ్ అనే ట్యాగ్ వచ్చిన హీరోయిన్స్ ఉన్నారు. కానీ ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న ఓ హీరోయిన్ మాత్రం తన తలరాతను మార్చుకుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె స్టార్ హీరోయిన్. తక్కువ సమయంలోనే తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ఎలాంటి బ్యాగ్రౌండ్ సపోర్ట్ లేకుండానే తనదైన ముద్ర వేసింది. కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ కోట్లాది మంది అభిమానుల హృదయాలు గెలుచుకుంది. అయితే కెరీర్ మొదట్లో ఒక స్టార్ హీరోతో సినిమా ఛాన్స్ వచ్చింది. కానీ అనుహ్యంగా ఆ మూవీ మధ్యలోనే ఆగిపోయింది. కట్ చేస్తే.. రాత్రికి రాత్రే ఆమెను 9 సినిమలా నుంచి తీసేశారంటూ ఆవేదన వ్యక్తం చేసింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ విద్యా బాలన్. కొన్ని రోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. తన తొలి సినిమా రోజుల్లో తనను అపశకునం అని.. ఐరెన్ లెగ్ అని పిలిచారని.. అప్పట్లో ప్రతి రాత్రి తాను ఏడుస్తూ నిద్రపోయేదాన్ని అని చెప్పుకొచ్చారు. మలయాళీ స్టార్ హీరో మోహన్ లాల్ సరసన చక్రం అనే సినిమాలో తనకు ఛాన్స్ వచ్చిందని తెలిపింది. ఆ సినిమా కోసం దక్షిణాదిలో ఒక యాడ్ షూట్ జరుగుతున్నప్పుడు, తాను అక్కడికి వెళ్ళగా ఆ సినిమా కోసం ఆడిషన్ ఇవ్వమని తనను అడిగారని అన్నారు. హీరో మోహన్ లాల్ కావడంతో తాను వెంటనే ఒప్పుకున్నానని.. ఆడిషన్ అయిన వెంటనే దర్శకుడు తనను కలవాలనుకోవడంతో, తాను తన సోదరి, తల్లితో కలిసి అక్కడికి వెళ్ళానని విద్యా తెలిపింది. "నేను సినిమా మొదలుపెట్టాను, షూటింగ్ బాగా జరిగింది. 15 రోజుల తర్వాత వాళ్ళు నన్ను బొంబాయికి తిరిగి పంపించేశారు. మేము ఒక సీన్ చేశాము, వాళ్ళు షెడ్యూల్ పూర్తయిందని, మేము మొత్తం సినిమాను ఒకేసారి చిత్రీకరించాల్సి ఉందని చెప్పారు. మోహన్‌లాల్ సార్‌కు కొన్ని డేట్స్ సమస్యలు ఉన్నాయని, అందుకే మేము విరామం తీసుకుని వచ్చే నెలలో తిరిగి వస్తామని చెప్పారు. దర్శకుడికి, మోహన్‌లాల్‌కు సమస్యలు ఉండటంతో మేము చాలా రోజులు షూటింగ్ చేయలేదు. అందుకే ఇలాగే జరగాలేమో అని నేను అనుకున్నాను. అలా నేను సంతోషంగా బొంబాయికి తిరిగి వచ్చాను." "నేను ఒక స్టార్‌ని అని మనసులో అనుకుంటూ ఉండేదాన్ని. కానీ మోహన్‌లాల్ నటించిన 'చక్రం' సినిమా ఆగిపోతుందని నాకు అస్సలు తెలియదు. అది ఆగిపోయిన తర్వాత, నాకు ఆఫర్ చేసిన ఆ 8, 9 సినిమాలన్నీ నేను కోల్పోయాను. ఆ నటుడు, దర్శకుడు కలిసి 8 హిట్లు ఇచ్చారని, ఇప్పుడు వాళ్ళు తమ 9వ సినిమా చేస్తున్నారని అనుకున్నారు. అందుకే, బహుశా ఇది ఈ అమ్మాయి శక్తి వల్లేమో, ఈమెకు ఏదో అపశకునం తగిలిందేమో అన్నారు. అది ఒక పిచ్చి సమయం. చాలా నిరాశ కలిగించిన కాలం. ఈమెకు కనీసం ఒక్క సినిమా అయినా కలిసి రావాలని మా తల్లిదండ్రులు ప్రార్థించడం మొదలుపెట్టారు. నేను ఎదుర్కొంటున్న తిరస్కరణను, నిరాశను వాళ్ళు చూడగలిగారు. ఏడుస్తూ పడుకునేదాన్ని, కానీ ఆశ మాత్రం కోల్పోలేదు." అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె హిందీలో స్టార్ హీరోయిన్ గా దూసుకుపోతుంది.

## నమ్రతా శిరోద్కర్, సితారతో ప్రియాంకా చోప్రా.. ఇంతకీ ఎక్కడ కలిశారో తెలుసా..?



లబాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ప్రస్తుతం ఎస్ఎస్ రాజమౌళి-మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న వారణాసి సినిమాలో నటిస్తుందని తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్స్‌తో బిజీగా ఉంది. కాగా ప్రియాంకా చోప్రా నమ్రతా శిరోద్కర్, సితారతో కలిసి సందడి చేసింది. ఇంతకీ ఈ ముగ్గురూ కలిసింది ఎక్కడో తెలుసా..? సిటీలో ఉన్న వన్ ఆఫ్ ది హైఎండ్ మల్టీప్లెక్స్ ఏఎంబీ సినిమాస్‌లో. ఈ సందర్భంగా నమ్రతా, సితార, ప్రియాంకా చోప్రా కెమెరాకు ఫోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ప్రియాంకా చోప్రా ఆ తర్వాత ఏఎంబీ సినిమాస్ మేనేజ్ మెంట్, స్టాఫ్‌తో కూడా ఫొటోలు దిగింది. ఏఎంబీ సినిమాస్‌లో సందడి చేసిన విజువల్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. వారణాసి చిత్రంలో మందాకిని పాత్రలో కనిపించబోతుంది ప్రియాంకా చోప్రా. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నవారణాసిలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. వారణాసి మూవీ ఫస్ట్ పార్ట్ 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



## 'రాసి పెట్టుకోండి'.. పెద్దిపై రామ్ చరణ్ గూస్‌బంప్స్ స్పీచ్..!

రామ్ చరణ్ హీరోగా వస్తోన్న రూరల్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా పెద్ది. బుచ్చిబాబు డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ.. జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేయనుంది. ఇ?ప్పటికే రిలీజైన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. ప్రస్తుతం ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవలే ఈ చిత్రంలోని స్పెషల్ సాంగ్‌ను కూడా విడుదల చేశారు. ఈ మూవ రిలీజ్ తేదీ దగ్గర పడడంతో పెద్ది హీరో రామ్ చరణ్ ప్రమోషన్లతో ఫుల్ బిజీ అయిపోయారు. తాజాగా బెంగళూరులో జరిగిన ఈవెంట్‌కు చెర్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది మూవీ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డానని రామ్ చరణ్ అన్నారు. ఈ మూవీ కోసం దాదాపు రెండన్నరేళ్ల పాటు ప్రాణం పెట్టి చేశానని చెర్రీ పంచుకున్నారు. అందరం కూడా కలిసికట్టుగా ఈ మూవీ కోసం శ్రమించామని పేర్కొన్నారు. రాసి పెట్టుకోండి.. ఈ సినిమా నా కెరీర్‌లో బెస్ట్ ఫిల్మ్ అవుతుందని రామ్ చరణ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. కాగా.. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ భామ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది.



## థియేటర్లలో నిరాశపరిచిన 'జెట్ లీ'..

**ఇప్పుడు ఓటీటీలో అదృష్టం పరీక్షించుకోనున్న సత్య సినిమా**

ఈ ఏడాది టాలీవుడ్‌లో వేసవి సీజన్ ఆశించిన స్థాయిలో సందడి చేయలేకపోయింది. పెద్ద సినిమాలతో పాటు కొన్ని చిన్న చిత్రాలు కూడా ప్రేక్షకుల ముందుకు వచ్చినప్పటికీ, వాటిలో చాలా వరకు బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపించడంలో విఫలమయ్యాయి. మంచి అంచనాల మధ్య విడుదలైన కొన్ని చిత్రాలు కూడా ప్రేక్షకులను పూర్తిగా ఆకట్టుకోలేక నిరాశపరిచాయి. అలాంటి సినిమాల్లో ప్రముఖ కమెడియన్ సత్య హీరోగా నటించిన తొలి చిత్రం 'జెట్ లీ' కూడా ఒకటి.తెలుగు సినీ పరిశ్రమలో తన కామెడీ టైమింగ్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సత్య, హీరోగా ఎంట్రీ ఇస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచి మంచి ఆసక్తి నెలకొంది. అంతేకాకుండా సత్యకు కెరీర్‌లో కీలక బ్రేక్ ఇచ్చిన దర్శకుడు రితేష్ రానా ఈ చిత్రానికి దర్శకత్వం వహించడంతో అంచనాలు మరింత పెరిగాయి. కానీ విడుదల తర్వాత సినిమా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. కథ, కథనం విషయంలో కొత్తదనం ఉంటుందని భావించిన ప్రేక్షకులకు సినిమా పూర్తి స్థాయిలో కనెక్ట్ కాలేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన వసూళ్లను రాబట్టలేకపోయింది. హీరోగా సత్య నటనకు ప్రశంసలు వచ్చినప్పటికీ, సినిమా మొత్తం పరంగా ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన లభించింది. ఇప్పుడు ఈ చిత్రం తన అదృష్టాన్ని ఓటీటీ వేదికపై పరీక్షించుకోడానికి సిద్ధమైంది. ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ జియో హాట్‌స్టార్ ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. మొదట ఈ సినిమాను ఒకే భాషలో విడుదల చేస్తారని వార్తలు వచ్చినా, తాజాగా తెలుగు ప్రేక్షకులతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు. థియేటర్లలో అంతగా ప్రభావం చూపించలేకపోయిన అనేక సినిమాలు ఓటీటీలో మంచి ఆదరణ పొందిన ఉదాహరణలు గతంలో ఉన్నాయి. దీంతో ఇప్పుడు 'జెట్ లీ'కి కూడా డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో కొత్త జీవితం దొరుకుతుందా? ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తుందా? అన్న ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంగీతాన్ని కాలభైరవ అందించగా, ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించింది. ఇప్పుడు థియేటర్లలో మిస్సైన ప్రేక్షకులు ఓటీటీ ద్వారా ఈ సినిమాను ఎంతవరకు ఆదరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com